సంపుటి 2 - జూన్ 2018

# LEISA INDIA

# లీసా ఇండియా

తెలుగు ప్రత్యేక ప్రచురణ

***Magazine on Low External Input Sustainable Agriculture***
***Compilation of Selected translated articles into Telugu***

తక్కువ బాహ్య ఉత్పాదకాలను ఉపయోగించి చేసే సుస్థిర వ్యవసాయ పత్రిక
తెలుగులోకి అనువదించిన కొన్ని వ్యాసాల సంకలనం



# లీసా ఇండియా

**సంచిక 2, జూన్ 2018**

ఈ సంచికలో వ్యాసాలు లీసా ఇండియా పత్రికలో ప్రచురితమైన ఆంగ్ల వ్యాసాల నుండి ఎంపిక చేయబడ్డవి.

**ఎ.యమ్.ఇ. ఫౌండేషన్**
నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్,
రెండవ ఫేస్, బనశంకరి, బెంగళూరు - 560085
ఫోన్ : +91 080 26699512
+91 080 26699522
ఫ్యాక్స్ : +91 080 26699410
email : leisaindia@yahoo.co.in

| | |
|---|---|
| లీసా ఇండియా | ఆంగ్లంలో లీసా ఇండియా పత్రికను ఎ.యమ్.ఇ. ఫౌండేషన్ వారు ఇలియా వారి సహకారంతో ప్రచురించుచున్నారు. |
| చీఫ్ ఎడిటర్ | కె.వి.యస్. ప్రసాద్ |
| మేనేజింగ్ ఎడిటర్ | టి.యమ్. రాధ |
| అనువాదం | రామ శేషు సూరంపూడి |
| అనువాద సమన్వయం | వీణ మార్కాండే |
| అడ్మినిస్ట్రేషన్ | రుక్మిణి జి. జి. |
| డిజైన్ లేఔట్ | శ్రీ సాయి క్రియేటివ్ డిజైనర్స్, హైదరాబాద్ |
| ముద్రణ | స్పాన్ ప్రింట్, బెంగళూరు |
| కవర్ ఫోటో | విత్తన వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్న మహిళలు |
| ఫోటో | |

## లీసా మేగజైన్

**ఇతర ఎడిషన్లు**

లాటిన్ అమెరికన్, వెస్ట్ ఆఫ్రికన్,
బ్రెజిలియన్ మరియు ఈస్ట్ ఆఫ్రికన్ ఎడిషన్

## లీసా ఇండియా మేగజైన్

**ఇతర ప్రాంతీయ ఎడిషన్లు**

హిందీ, ఒరియా, తమిళ్, కన్నడ, మరాఠీ, పంజాబీ

ఈ పత్రిక నందలి అంశములు సాధ్యమైనంత ఖచ్చితత్వాన్ని కలిగి వుండుటకు ఎడిటర్లు అన్ని జాగ్రత్తలను తీసుకోవడం జరిగినది. వ్యక్తిగతంగా వ్రాసిన ఆర్టికల్స్‌కు ఆ రచయితలే బాధ్యత వహించెదరు.

ఈ పత్రికలోని వ్యాసాలను ఫోటోకాపి తీసి మిగతా వారికి ఇవ్వడాన్ని ఎడిటర్స్ ప్రోత్సహిస్తారు.

మిసెరియార్ వారి తోడ్పాటుతో ఎ.యమ్.ఇ.ఎఫ్. వారిచే ప్రచురితం

### లీసా LEISA www.leisaindia.org

లీసా అంటే తక్కువ బాహ్య ఉత్పాదకాలను ఉపయోగించి చేసేటటువంటి సుస్థిర వ్యవసాయం. ఇది సామాజిక మరియు సాంకేతిక పరమైన విషయాలను జోడించి రైతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ తమ యొక్క ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచుకొనుట గురించి పనిచేస్తుంది. లీసా అనునది స్థానిక వనరులను మరియు సహజ ప్రక్రియలను సరియగు విధంగా ఉపయోగిస్తూ అవసరమైతేనే బాహ్య ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) ఉపయోగించుకొనుట గురించి తెలియజేస్తుంది. ఇది స్త్రీ, పురుష రైతులు వారి విజ్ఞానం, నైపుణ్యం, విలువలు, సంస్కృతి మరియు సంస్థల ఆధారంగా సాధికారతను సాధించి భవిష్యత్తును నిర్మించుకొనుట కొరకు ఉపయోగపడుతుంది. అంతేకాక భాగస్వామ్య పద్ధతుల ద్వారా రైతుల మరియు ఇతరుల యొక్క సామర్థ్యాలను పెంపొందించి, మారుతున్న అవసరాలు మరియు పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ వృద్ధిని సాధించుట లీసా లక్ష్యం. సాంప్రదాయ మరియు శాస్త్రీయ విజ్ఞాన పద్ధతులను జోడించి విధాన పరమైన నిర్ణయాలను ప్రభావితం చేసి తదుపరి అభివృద్ధికి సరియైన బాటను పరచటం లీసా యొక్క ప్రధాన ఉద్దేశ్యం. లీసా అనునది ఒక భావన, ఒక విధానం మరియు ఒక రాజకీయ సందేశం.

### ఎ.యమ్.ఇ. ఫౌండేషన్ AMEF www.amefound.org

ఎ.యమ్.ఇ. ఫౌండేషన్ దక్కన్ పీఠభూమిలోని చిన్న, సన్నకారు రైతులతో కలిసి ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను రూపొందించి, విజ్ఞానాన్ని పెంపొందించి, శిక్షణను అందించి, వివిధ అభివృద్ధి సంస్థలను అనుసంధానించి అనుభవాలను పంచుకుంటుంది.

ధర్మకర్తలు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | శ్రీ చిరంజీవ్ సింగ్, ఐ.ఎ.ఎస్ |
| సభ్యులు | : | డా. విఠల్ రాజన్, డా. ఎం. మహదేవప్ప, డా. ఎన్. జి. హెగ్డే, డా. టి.ఎం. త్యాగరాజన్, ప్రొ॥ వి. వీరభద్రయ్య, డా. ఎ. రాజన్న, డా. వెంకటేష్ తగత్, డా. స్మిత ప్రేమ్‌చందర్ |
| కోశాధికారి | : | శ్రీ బి.కె. శివరాం |
| ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ | : | శ్రీ కె.వి.ఎస్. ప్రసాద్ |

### మిసెరియార్ MISEREOR www.misereor.org

మిసెరియార్, అభివృద్ధి సహకారానికై 1958లో స్థాపించబడిన జర్మన్ కాథోలిక్ బిషప్పుల సంస్థ. ఈ సంస్థ 50 ఏళ్ళకు పైగా ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తూ ఉన్నది. జాతి, మత, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా, అవసరంలో ఉన్న ఏ మనిషికైనా మిసెరియార్ సంస్థ తోడ్పాటు లభిస్తుంది.

పేద ప్రజలు, ప్రతికూల పరిస్థితులలో ఉన్నవారు స్వయంగా చేపట్టే ప్రయత్నాలకు మిసెరియార్ సహాయపడుతుంది. మిసెరియార్ స్థానిక సంస్థలతో - చర్చికి సంబంధించిన సంస్థలతో, ప్రభుత్వేతర సంస్థలతో, సామాజిక ఉద్యమాలతో మరియు పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తుంది. లబ్ధిదారులతో కలిసి ఈ భాగస్వామ్య సంస్థలు స్థానిక అభివృద్ధి విధానాల రూపకల్పనకు, ప్రాజెక్టుల అమలుకు తోడ్పడతాయి. ఈ విధంగా మిసెరియార్ సంస్థ, తన భాగస్వామ్య సంస్థలతో కలిసి నిరంతరం మారుతున్న సవాళ్ళకు ప్రతిస్పందిస్తుంది.

ప్రియ పాఠకులకు,

పర్యావరణ హిత సేద్యం చిన్న సన్నకారు రైతన్నల పాలిట వరంగా మారుతోంది. ఈ విధమైన సేద్య విధానం చిన్న కమతాల రైతులకు సుస్థిరతను అందించడం మాత్రమే కాకుండా, మరో విధంగా కూడా తోడ్పడుతుంది. హరిత విప్లవం, జన్యు విప్లవం పేరుతో రోజురోజుకీ విస్తరిస్తున్న కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని అడ్డుకోవడంలో కూడా ఇది సహాయకారిగా నిలుస్తోంది. ప్రస్తుత జూన్ సంచికలో పర్యావరణహిత సేద్యం, ఆహార సాధికారిత సాధనకు సంబంధించిన సమస్యలను, వాటికి పరిష్కారాలను సూచనలు అందజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

కర్నాటక రైతు సోదరులు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునేందుకు, పోషకాహార లోపం నుంచి రక్షించుకునేందుకు అందుబాటులో ఉన్న ఏకైక మార్గం - చిరుధాన్యాల సేద్యం వైపు తమ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. కొర్రల వల్ల కలిగే ప్రయోజనాలను గుర్తించి దాదాపు 2000మంది కర్నాటక రైతులు వాటి సాగును చేపడుతున్నారు. అదే విధంగా ఒడిశాలోని కుతియా కోంఢ్ తెగకు చెందిన రైతు సోదరులు కూడా తమకు తరతరాల వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ విజ్ఞానం ఆధారంగా పెద్ద ఎత్తున చిరుధాన్యాల ఆధారిత మిశ్రమ పంటల సాగును చేపడుతున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా వారు సొంతంగా విత్తన బ్యాంకులను పెంపొందించుకుంటున్నారు. వాటి గురించి తోటి వ్యవసాయదారులకు కూడా తెలియజేసి అవగాహన కలిగించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విత్తన ఉత్సవాలను నిర్వహించుకుంటున్నారు. ఈ విధానం ప్రారంభించిన తర్వాత గిరిజన తెగలకు చెందిన ఈ వర్గం ప్రజలు చాలా కాలం క్రితం దూరమైపోయిన ఆహార వైవిధ్యాన్ని, సాధికారకతను తిరిగి సమకూర్చుకోగల ుగుతున్నారు. ఆహార రంగంలో సాధికారికత సాధన కోసం విభిన్నమైన దృక్పథాలతో ఉమ్మడిగా కృషి చేయటం కోసం అలెయెన్స్ రూపంలో వారంతా సమైక్యమవుతుండడం ఆసక్తి కలిగించే మరో విషయం.

దేశీయ పశు సంపదను కాపాడుకునేందుకు వాటి గురించిన సమగ్ర సమాచారాన్ని భద్రపరిచి డాక్యుమెంటరీకరణకు కూడా వారు గట్టిగా శ్రద్ధ తీసుకుంటున్నారు. స్థానికంగా లభించే పశు సంపదలో వైరుధ్యాలను బట్టి అలాంటి దేశీయ జాతులను కాపాడుకునేందుకు స్థానికంగానే అనేక మంది చొరవ తీసుకుంటున్నారు. అలాంటి వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఆ కృషి వారికి జీవనోపాధి కూడా కల్పిస్తోంది. ఈ పశు జాతుల సంరక్షణకు నడుం బిగించిన వారి అనుభవాలను ఇతరులకు కూడా చేరవేసే లక్ష్యంతో వాటి డాక్యుమెంటరీకరణ జరుగుతోంది. వారి ప్రయత్నాలను ప్రభుత్వాలు, విధాన నిర్ణాయక అధికారులు గుర్తించి ప్రోత్సహించడం చాలా అవసరం. మీ అనుభవాలు, ప్రోత్సాహం కోసం మేము నిరంతరం ఎదురుచూస్తూ ఉంటాము. మీకు సన్నిహితులైన తోటి రైతన్నలకు ఈ మేగజైన్ అందించాలనే ఆసక్తి మీకు ఉంటే వారి పూర్తి చిరునామా మాకు పంపించండి. మేము వారికి కూడా సంతోషంగా ఈ మేగజైన్ అందించగలం.

సంపాదకులు




**సేద్య రంగంలో..పునరుద్ధరణ............ ప్రశాంత్ మొహంతీ, కన్నా కె.సిరిపురపు**

ఒడిశాలోని మారుమూల ప్రాంతంలోని స్థానిక కుతియా కోంఢ్ తెగ ప్రజలకు చిరుధాన్యాల ఆధారిత సేద్యంలో మిశ్రమ పంటలను సాగు చేయడంలో సుసంపన్నమైన పరిజ్ఞానం, పరిపూర్ణమైన అనుభవం ఉంది. ఈ సామాజిక వర్గం అనుసరించే విత్తన బ్యాంకులు, సంస్కృతిలో .......కృషి చురుగ్గా సాగుతోంది.

**4**



**ఆహార సాధికారతకు రక్షణ ............ది ఫుడ్ సావరీనిటీ అలియెన్స్ - ఇండియా**

ఆహార రంగంలో సాధికర అధికృత సాధన అనేది ఇప్పుడు ప్రపంచానికి అత్యవసరమైనది. ఆహార రంగంలో సాధికారత సాధించగలిగినప్పుడే అణచివేతలు, అసమానతలతో కూడిన ఈ సమాజం వాటి నుంచి విముక్తి సాధించగలుగుతుంది. అన్ని వర్గాల జీవితాల్లోనూ, ...సావరీనిటీ అలియెన్స్ ఇండియా.

**10**



**స్థానిక అనుభవాలే పశు సంతతికి శ్రీరామరక్ష.. .................... పి. వివేకానందన్**

స్థానికంగా ఒకప్పుడు పేరు పొందిన ఆవులు, తదితర పశు జాతులు క్రమంగా అంతరించిపోతున్నాయి. అందుకు చాలా కారణాలే ఉన్నాయి. అయితే ఆయా ప్రాంతాలలో పశు పోషణపై ఆధారపడి వాటి రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న సామాజిక వర్గాలు కూడా అసంఖ్యాకంగానే... ముందుకు రావాల్సి ఉంది.

**15**



**జ్ఞాపకాల దొంతర నుంచి సాగులోకి వచ్చిన ..........అనితా రెడ్డి - కృష్ణప్రసాద్. జి**

కర్నాటకలో నిరుపేదల రోజువారీ భోజనంలో చిరుధాన్యాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇటీవలి కాలంలో తిరిగి ఈ చిరు ధాన్యాలకు వారి ఆహారంలో సరైన గుర్తింపు వస్తోంది. అది గమనించిన కారణంగానే రైతు సోదరులు కూడా బ్రౌన్ టాప్ మిల్లెట్స్ (చిరుధాన్యాలు) సాగును పెద్ద ఎత్తున చేపడుతున్నారు.... అని చెప్పవచ్చు.

**18**

# సేద్య రంగంలో జీవవైవిధ్యం పునరుద్ధరణ

## ఆహార రంగంలో సాధిపత్య సాధన కృషి

ప్రశాంత్ మొహంతీ – కన్నా కె.సిరిపురపు

**ఒడిశాలోని మారుమూల ప్రాంతంలోని స్థానిక కుతియా కోండ్ తెగ ప్రజలకు చిరుధాన్యాల ఆధారిత సేద్యంలో మిశ్రమ పంటలను సాగు చేయడంలో సుసంపన్నమైన పరిజ్ఞానం, పరిపూర్ణమైన అనుభవం ఉంది. ఈ సామాజిక వర్గం అనుసరించే విత్తన బ్యాంకులు, సంస్కృతిలో భాగంగా విత్తన పండుగలను పునరుద్ధరిస్తూ, వారిలో వారసత్వంగా అందుతూ వస్తున్న సేద్య పరిజ్ఞానం పెంపొందించడంతోపాటు మరుగుపడిన సేద్య వైవిధ్యాన్ని, ఆహార రంగంలో వారికి పూర్తి స్థాయిలో పూర్వ వైభవాన్ని సాధించి పెట్టేందుకు కృషి చురుగ్గా సాగుతోంది.**

రెండు దశాబ్దాల క్రితం వరకూ ఒడిశా తూర్పు ప్రాంతంలో ఉన్న ఖందమాల జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో నివసించే స్థానిక కుతియా కోండ్ తెగ ప్రజలు తమకు ఉన్న కొద్దిపాటి విస్తీర్ణం ఉన్న పొలంలో దాదాపు 40-50 రకాల పంటలను సాగుచేసేవారు. అయితే హరిత విప్లవం జోరందుకున్న తర్వాత అక్కడ పరిస్థితులు మారిపోయాయి. సబ్సిడీలతోపాటు అధిక దిగుబడినిచ్చే వంగడాల (హెచ్‌వైవీలు) లభ్యత కారణంగా అప్పటి వరకూ వాడుకలో ఉన్న - చిరుధాన్యాలు - మొక్క జొన్న - కాయ ధాన్యాలు - దుంపల సాగుతో కూడిన మిశ్రమ పంటల విధానానికి ముప్పు ఏర్పడింది. 2011 నాటికి కుతియా కోండ్ తెగ వారి దేశీయ పంటల సాగు కేవలం 12-13 రకాలకు పరిమితమైపోయింది. అంతేకాక, వారికి ఏ మాత్రం అవగాహన లేని విధానంలో సాగు చేయాలన్న నిర్బంధాలు అధికమైపోయాయి. అధిక దిగుబడి విత్తనాల ఏకపంట సాగు విషవలయంలో చిక్కుకుపోయి అనుకూలం కాని సాగు పద్ధతుల చక్రంలో చిక్కుకుపోయి ఉండేది. పంటల సాగులో వైవిధ్యం లోపించడంతో సగటు పోషకాహారం కూడా గణనీయంగా తగ్గిపోయి ఉండేది.



*చిరుధాన్యాల ఆధారిత మిశ్రమ పంటల సాగు విధానంలో కుతియా కోండ్ తెగ వారికి అపరిమితమైన పరిజ్ఞానం వారసత్వ సంపదగా లభించింది*

శ్రీమతి యశోదా మాఝీ, ఆమె భర్త అశోక్ మాఝీ ఖండ్‌మాల్ జిల్లాలోని ధూపీ గ్రామంలో నివసిస్తున్నారు. యశోదా మాఝీ వారి గ్రామ పంచాయతీ సభ్యురాలుగా కూడా ఎన్నికైంది. ఆ కుటుంబానికి మూడు ఎకరాల పంట భూమి ఉంది. అందులో ప్రధానమైన పంటలతోపాటు చిరుధాన్యాల రకానికి చెందిన అనేక పంటలను సాగుచేసేవారు. వారు సాగుచేసే పంటల్లో చిరుధాన్యాలు, వరి, పప్పుధాన్యాలు, రకరకాల దుంపలతోపాటు నూనె గింజలు ముఖ్యమైనవి. కొండ చరియల వెంబడి వేర్వేరు పంటలను సాగుచేసేవారు. అదనంగా, కుటుంబం అంతా కలిసి అడవుల నుంచి టింబరేతర ఉత్పత్తులను సేకరించేవారు. ఈ రకమైన టింబరేతర ఉత్పత్తులలో ముఖ్యమైనవి - దుంపలు, మష్రూమ్స్(కుక్కగొడుగులు), ఆహారయోగ్యమైన ఆకుకూరలు, పండ్లు కాయలు, అటవీశాఖవారు విధించిన నిబంధనలు, ఆంక్షల కారణంగానూ, అనిశ్చిత వర్షాల కారణంగా ఈ రకంగా వేర్వేరు పంటలు సాగుచేసే విస్తీర్ణం తగ్గిపోతూ వచ్చింది. పంటల సాగు విధానంలో కూడా మార్పులు తప్పలేదు. పంటల సాగులో జీవవైవిధ్యం క్షీణించిపోతూ వచ్చింది. ఫలితంగా కుటుంబపరంగా వ్యవసాయ ఉత్పత్తులు పరిమితమయ్యాయి. చివరికి దేశీయ వంగడాలను నష్టపోవాల్సి వచ్చింది.

నిర్మాణ్ సంస్థ జోక్యంతో 2012 నుంచి మాఝీల కుటుంబం తిరిగి వైవిధ్యంతో కూడిన పంటల సాగు విధానాన్ని అనుసరించింది. పంటలు, విత్తనాలలో వైవిధ్యం కూడా పెరుగుతూ వచ్చింది. చిరుధాన్యాలలో భాగంగా మాఝీలు 25 రకాలు సాగు చేయటం ప్రారంభించారు. అంతకుముందు వారు కేవలం 7 రకాలు మాత్రమే సాగు చేసేవారు. ఇక నూనె గింజల సాగు విషయానికి వస్తే రెండు రకాల నుంచి ఏడు రకాలు సాగు చేయగలిగారు. కాయధాన్యాలు/పప్పుధాన్యాల సాగులో కేవలం 5 రకాల నుంచి 12 రకాలు సాగు చేయటం ప్రారంభించారు.

విత్తుల నాటడంలో అనుసరించవలసిన కాలవ్యధిని గురించి అవగాహన పెంపొందించుకున్న యశోద మాఝీ వాతావరణ అనిశ్చితిని సమర్థవంతంగా ఎదుర్కోగలిగారు. ఆమె సాగు చేసిన పప్పుధాన్యాల పంటలు పూత దశలో ఉన్నప్పటికీ అనూహ్యంగా కురిసిన వర్షాల ప్రమాదాన్ని నిలదొక్కుకున్నాయి. ఎలాంటి నష్టం కలగకుండా తట్టుకోగలిగాయి. అందుకు ప్రధాన కారణం విత్తనాలు నాటే సమయాన్ని మరింత జాప్యం చేయడమే. ఆ గ్రామంలో మిగిలిన వాళ్లందరికీ మూడు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే రాగా, మాఝీ పొలంలో 7 క్వింటాళ్లు ఉత్పత్తి సాధ్యమైంది. పప్పుధాన్యాల దిగుబడి స్వల్పంగా ఉన్న కారణంగా మార్కెట్‌లో అధిక ధరలు వచ్చాయి. కిలో రూ.40 ఉండాల్సిన ధరలు రూ.65 పెరిగి మాఝీలకు మంచి ఆదాయం లభించింది. మిగులు దిగుబడిని విక్రయించి ఆ కుటుంబం రూ.42,250 ఆదాయం సంపాదించింది. పిల్లల విద్యాభ్యాసం కోసం, కుటుంబ వైద్య అవసరాల కోసం స్థానికంగా ఉండే వడ్డీవ్యాపారుల నుంచి తీసుకున్న అప్పులో భాగంగా రూ.10000 తిరిగి చెల్లించివేయగలిగింది. మిగిలిన రూ.32,250ని పొదుపు చేసుకోగలిగింది. దానిని పిల్లల విద్యావసరాలకే ఉపయోగించాలని నిర్ణయించుకుంది. అంతేకాదు మరెప్పుడూ వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు చేయరాదని నిర్ణయించుకుంది. అదే సమయంలో మాఝీల కుటుంబానికి ఇందిరా ఆవాస్ యోజన కింద ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహాయం కూడా లభించింది. చిక్కుడు దిగుబడిని విక్రయిస్తే లభించే సొమ్ములో కొంత భాగాన్ని ఇంటిపై ఖర్చు చేసేందుకు సిద్ధమవుతోంది.

కుటుంబసభ్యులకు ఆహార భద్రత లభించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయి. ఇప్పుడు యశోదా మాఝీ ముఖంలో ఆత్మవిశ్వాసం, ఆనందం తాండవిస్తున్నాయి. ఆమె మాటల్లోనే చెప్పాలంటే..... కరువు పీడ నుంచి బయటపడ్డాం. లేకుంటే కుటుంబం ఆర్థికపరమైన ఊబిలో కూరుకుపోయి ఉండేది. ఆహారం పెద్ద సమస్యగా మారిపోయేది. జీవనోపాధులకు తీరని హాని ఎదురయ్యేది.

లాభాపేక్షరహిత స్వచ్ఛంద సంస్థ నిర్మాణం ఖండ్‌మల్ జిల్లాలోని గ్రామీణ తెగలవారితో కలిసి పనిచేయడం ప్రారంభించిన తర్వాత, ఆ ప్రాంతంలో సాగుచేసే పంటల్లో వైవిధ్యం తీసుకువచ్చింది. వ్యవసాయ రంగంలో మహిళలకు గణనీయమైన గుర్తింపు దక్కింది.

## స్థానికుల పట్ల పూర్తి అవగాహన

మిశ్రమ పంటలుగా స్థానిక చిరుధాన్యాలను సాగుచేసే కుతియా కోండ్ తెగ రైతన్నల స్థితిగతులపై 2011లో నిర్మాణ్ సంస్థ ప్రత్యేకంగా ఒక అధ్యయనం చేపట్టింది. వారి ఆహార అలవాట్లు, పోషక విలువలకున్న భద్రత వంటి అంశాలను అందులో పరిశీలించారు. ఖండ్‌మల్ జిల్లాలోని మూడు గ్రామ పంచాయతీల పరిధిలోని 10 గ్రామాలలో నివసిస్తున్న 350 కుతియా కోండ్ తెగవారి జీవన స్థితిగతులను అధ్యయనం చేసింది.

కోండ్ తెగవారు వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తుంటారు. అది కూడా ఎక్కువ భాగం వర్షాధారితమే. కొండచరియల మధ్యలో బదిలీ సాగు (షిఫ్టింగ్ కల్టివేషన్ - పోడు చాసా లేదా సాగు అని చెప్పవచ్చు) కూడా వారికి ఉపాధి కల్పిస్తూ ఉంటుంది. ఇంకా అడవుల్లో లభించే టింబరేతర ఉత్పత్తుల సేకరణ వారికి ఆదాయం లభిస్తుంది. ఇంకా రోజు కూలీగా మనుగడ సాగిస్తుంటారు. కోండ్ తెగలపై సాగించిన అధ్యయనంలో నిర్ధారణ అయిన విషయాలు ఇక్కడ కొద్దిగా తెలుసుకుందాం. వారి నివాస స్థలాలకు చేరువగా ఉండే డోంగర్ కొండ చరియలు, ఇంకా ఇతర కొండలే వారి జీవనానికి ప్రధానమైనవి. వారు అనుసరించే సేద్య విధానంలో విభిన్నమైన పంటలు సాగవుతాయి. అంతేకాక,

వారికి అందుబాటులో సమృద్ధిగా సహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని వారు సేద్యంచేయడంలో అపారమైన అనుభవం సంపాదించుకున్నారు. అయినా కూడా వారి గిరిజన జీవితంలో పేదరికం నిత్యనివాసం ఉంటోంది. కుతియా కోండ్ తెగలో దాదాపు 80 శాతం మంది సన్నకారు రైతు కుటుంబాలే. మిగిలిన వారంతా చిన్న కమతాలున్న రైతులే. ఆ ప్రాంతంలోని చాలా వ్యవసాయ భూములు ఎర్రమట్టి నేలలే. వాటికి నీటి తేమను నిలబెట్టుకునే సామర్థ్యం చాలా పరిమితంగా ఉంటుంది. ఖరీఫ్ పంట కాలంలో నీటి ప్రవాహాల జోరు కారణంగా కోతకు గురికావడం సర్వసాధారణం. అధ్యయనంలో తేలిన మరో విషయం - ఎగువ ప్రాంతాలలో చిరుధాన్యాలు ఎక్కువగా పండుతుంటాయి. ఈ కారణం వల్లనే కావచ్చు... తరతరాలుగా అత్యంత పేదరికంలో బతుకులు సాగిస్తున్న ఈ ప్రాంత ప్రజలు చాలా మంది చిరుధాన్యాలను సాగుచేయడం పైనే దృష్టి కేంద్రీకరించారు. అంతేకాక, స్థానిక గిరిజన తెగలకు చెందిన కోండ్ జాతి వారిలో పర్యావరణహితమైన ఈ సేద్య విధానాలు జీవితంలో అంతర్భాగంగా మారిపోయాయి. పర్యావరణకు మేలుచేసే క్రమంలో వారి జీవితాలు ప్రకృతితో మమేకం అయిపోయాయి. ఇప్పటికీ వారసత్వంగా వస్తున్న సేద్య విధానాలనే వారు అనుసరిస్తూ, మిశ్రమ సేద్య విధానాలను, పంటల్లో వైవిధ్యాన్ని సురక్షితంగా కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం వారు 12 రకాలైన దేశీయ పంటలను వారు సాగు చేస్తున్నారు.

ఈ తెగ వారిలో చిరుధాన్యాలను ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. కానీ ఇటీవల ఈ అలవాటు క్రమంగా తగ్గిపోతోంది. నిజానికి వారు రోజుకు మూడు సార్లు ఆహారం తీసుకుంటారు. కానీ అందులో చిరుధాన్యాల ఉపయోగం ఇప్పుడు పరిమితమైపోయింది. ఇప్పుడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం వాడకం పెరిగింది. అవసరమైనప్పుడు బియ్యం మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. అంతేకాదు, ఇదివరకంతా ఆహారంలో భాగంగా ఉంటున్న దుంపల వంటివి ఉపయోగించడం తగ్గించేశారు. అందుకు అవి తగినంత మేరకు లభ్యంకాకపోవడం ఒక కారణం. లేదా మార్కెట్‌లో వాటిని బియ్యం కొనుగోలు కోసం అమ్మివేసుకోవడం వల్ల వాటి వాడకం తగ్గిపోవడానికి మరో కారణం. పప్పుధాన్యాల వినియోగంలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. పండించిన పప్పు ధాన్యాలలో అత్యధిక భాగాన్ని డబ్బు అవసరాలకోసం, ఇతర వస్తువుల కొనుగోలు కోసం, లిక్కర్‌కోసం అమ్మేసుకుంటున్నారు. ఇవి చాలక కుటుంబసభ్యుల వైద్య అవసరాలు కోండ్ తెగలో దాదాపు రెట్టింపు లేదా మూడు రెట్లు పెరిగిపోవటంతో వారి ఆర్థిక స్థితి దయనీయంగా మారిపోయింది.

## నిర్మాణ్ సంస్థ అధ్యయనంలో వెల్లడైన మరికొన్ని విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

స్థానికంగా వాడుకలో ఉన్న వ్యవసాయ కార్యకలాపాలలో మహిళలు చాలా కీలకమైన పాత్రనే నిర్వహిస్తారు. కానీ అందుకు వారికి తగినంత గుర్తింపు ఉండటం లేదు. స్థానిక సమాజ భాగస్వామ్యంతో నిర్వహించే విత్తన బ్యాంకులు, విత్తన ప్రదర్శనలు వంటివి లేనేలేవు. వారు పంటలు పండించేందుకు ఉపయోగించే డోంగర్ భూములపైకానీ, ఇతరత్రా వారి ఆధీనంలో ఉండవల్సిన భూములపై హక్కులు స్థిరంగా ఉండకపోవటంతో వారికి పూర్తి అధికారం ఉండటం లేదు. ఈ వాస్తవాలను గుర్తించిన నిర్మాణ్ సంస్థ కొన్ని ప్రోత్సాహక చర్యలు చేపట్టింది. వాటిలో విత్తన బ్యాంకులను అందుబాటులోకి తీసుకురావటం, విత్తన ప్రదర్శనలు నిర్వహించడం, వారికి (ప్రత్యేకించి మహిళలకు) భూములపై చట్టబద్ధమైన హక్కు లభించేందుకు చేయూతనిచ్చింది. నిర్మాణ్ చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా కుతియా కోండ్ తెగలోని పేదలకు ఆహార ఉత్పత్తిలో పూర్తి సాధికారత సాధ్యమైంది.

## దేశీయ సాగు విధానాల పునరుద్ధరణ

కుతియా కోండ్ తెగలోని రైతన్నలకు తోడ్పడేందుకు నిర్మాణ్ సంస్థ 2012 నుంచి కృషి ప్రారంభించింది. ముఖ్యంగా మిశ్రమ పంటల సాగు, జీవవైవిధ్యంతో కూడిన సేద్య విధానాలు, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను వారికి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కృషిలో మొదట అడుగుగా గ్రామీణ భాగస్వామ్య అధ్యయన విధానాన్ని (పార్టిసిపేటరీ రూరల్ అప్రెయిజల్ - పీఆర్ఏ) అన్ని గ్రామాలలో చేపట్టి మౌలిక సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారంలో భాగంగా కుటుంబ ఆదాయం, వాడుకలో ఉన్న స్థానిక వ్యవసాయ పద్ధతులు, విత్తన వినియోగంలో వైవిధ్యం వంటి వాటి గురించి నిర్దిష్టమైన సమాచారం సేకరించింది. స్థానిక పేద రైతులను తిరిగి పూర్వ పద్ధతులను అనుసరించేట్టు ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ వహించింది. అందులో భాగంగా గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి, వేర్వేరు పంటలను సాగుచేయడంలో మరుగున పడిన వైవిధ్యాన్ని పునరుద్ధరించే అవకాశాలపై విస్తృతంగా సంప్రదింపులు సాగించింది. తొలి సంవత్సరంలో చిరుధాన్యాల సేద్యం ప్రధానంగా మిశ్రమ పంటల సాగు విషయంలో ప్రత్యేక శిక్షణ అందించింది. రెండవ సంవత్సరంలో సుస్థిర వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇప్పించింది. ఇవన్నీ గ్రామ స్థాయిల్లోనే చేపట్టడం విశేషం. ముఖ్యంగా మహిళలను మిశ్రమ పంటల సాగు వైపు మళ్లించేందుకు దృష్టి కేంద్రీకరించారు. అదే సమయంలో పూర్వ పద్ధతులను ఉపయోగించే విషయంలోనూ, సేద్య రంగంలో వైవిధ్యానికి చోటు కల్పించే అంశాలకు అధిక ప్రోత్సాహం అందించడం జరిగింది.

## విత్తన వైవిధ్యానికి ప్రోత్సాహం

మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఇందుకు చేపట్టిన కార్యక్రమాల్లో ముఖ్యమైనది. ఆహారోత్పత్తిలో వారికి మరింత అజమాయిషీకల్పించాలనేదిఇందులోనిఉద్దేశం.ఈప్రయత్నంలో భాగంగానే స్థానికంగా అభివృద్ధి చెందిన వ్యవసాయ రంగంలోని వైవిధ్యాన్ని కాపాడటం లక్ష్యంగా మారింది. ఈ ఆశయాలను సాధించేందుకు గ్రామస్థాయిలో మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగింది. అదే సమయంలో గ్రామస్థాయిలో విల్లేజ్ లెవెల్ ఇనిస్టిట్యూషన్స్ (విఎల్ఐ లు) నెలకొల్పడం జరిగింది. ఆ ప్రకారం 21 విఎల్ఐలు ఏర్పాటయ్యాయి. వాటిలో సభ్యులుగా చేరిన మహిళలకు చిరుధాన్యాల సాగు ఆధారిత విత్తన బ్యాంకులను సామాజిక భాగస్వామ్యంతో ప్రారంభించి వాటి నిర్వహణలో సమగ్రమైన శిక్షణ ఇచ్చారు. వీటి సాయంతో స్థానిక రైతన్నలకు అవసరమైన విత్తన అవసరాలు నెరవేర్చడం సాధ్యమైంది. ప్రస్తుతం సామాజిక భాగస్వామ్యంలో 27 విత్తన బ్యాంకులు పనిచేస్తున్నాయి. 27 గ్రామాలలోని దాదాపు 600 మంది రైతన్నలకు లబ్ధి చేకూరుతోంది.

ఈ ప్రాంతంలో హెయిర్‌లూమ్ విత్తనాల అవసరం గురించిన అంచనాలు లెక్కకట్టారు. ఈ పంటకు సంబంధించి 12 రకాలైన దేశీయ స్థానికంగా వాడుకలో ఉన్న పంటల సాగును గుర్తించారు. వాటిని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ విత్తన సరఫరాను ఒక్కసారి మాత్రమే అందించే పెట్టుబడిగా భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా నిల్వచేసేందుకు ఉద్దేశించినదిగా ప్రకటించారు. ఒక్క పంట కాలంలోనే వాటిని సమృద్ధిగా పండించి నిల్వ చేయడం సాధ్యమైంది. ఇప్పుడు స్థానిక సామాజిక జోక్యంతో ఈ దేశీయ హెయిర్‌లూమ్ విత్తన వంగడాలను 55 రకాలను భద్రపరచగలుగుతున్నారు. వాటిలో చిరుధాన్యాలు, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆహారంగా తీసుకునేందుకు అనువైన దుంపలు ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడి రైతాంగం ఏడు రకాల దేశీయ వరి పంటలను, ఆరు రకాలైన మొక్కజొన్న, మూడు రకాల బెండకాయలు, మూడు రకాలైన సామలు, రెండు రకాల పెరల్ మిల్లెట్స్, మూడు రకాలైన కొర్రలు, రెండు రకాలైన తెల్ల జొన్న, నాలుగు రకాలైన పీజియన్ చిక్కుడుకాయలను, రెండు రకాలైన బొబ్బర్లు, మూడురకాలైన రైస్ బీన్, రెండు రకాలైన మినుములు, నాలుగు రకాలైన కంట్రీ బీన్స్, హార్స్ గ్రామ్ వంటి వాటితో పాటు 17 రకాలైన దుంపలు సాగుచేస్తున్నారు. వారు తమ సేద్యపు పనుల్లో చిరుధాన్యాల ఆధారిత మిశ్రమ పంటల సాగు పద్ధతిని పాటించారు. ఇవికాక, మూడురకాలైన ఆముదం చెట్లు (కాస్టర్), రెండురకాలైన ఆవ పంటలు (మస్టర్డ్), నువ్వులు, నైజర్ పంటలు పండిస్తున్నారు. 7 రకాలైన కాయగూరలను, 17 రకాలైన దుంపలను, రెండు రకాలైన పసుపు పంటలను, అల్లం, వెల్లుల్లి, మిర్చి, ఉల్లి మరి కొన్ని స్థానికంగా ఉపయోగపడే ముతక ధాన్యాలు, పప్పుధాన్యాలను సాగుచేస్తుంటారు. దేశీయ పంటలను పునరుద్ధరించడంలోను, సామాజిక విత్తన బ్యాంకుల నిర్వహణలోను,స్థానికవ్యవసాయజీవవైవిధ్యాన్నిపరిరక్షించడంలో మహిళ పాత్ర చాలా ప్రధానమైనది.

## సామాజిక విత్తన ఉత్సవాలు – విత్తన మార్పిడికి ఊతం

కుతియా కోండ్ సామాజికవర్గం నిర్వహించే జీవవైవిధ్య ఉత్సవాలను స్థానిక భాషలో బుర్లాంగ్ యాత్రగా వ్యవహరిస్తారు. సాధారణంగా ఈ ఉత్సవాలను పంటలు చేతికి అందిన తరువాత నిర్వహిస్తారు. సమృద్ధిగా పంటను చేతికి అందించినందుకు నేలతల్లికి, విత్తన సంపాదనకు కృతజ్ఞతలు తెలుపుకోవడం

*అటవీ హక్కుల చట్టంపై నిర్వహించిన శిక్షణ తరగతిలో పాల్గొంటున్న మహిళలు...*





స్థానిక అవసరాల కోసం విత్తన బ్యాంకులు నిర్వహించే కృషిలో మహిళల భాగస్వామ్యమే చాలా కీలకమైనది

ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం. నేలతల్లితోపాటు మేలురకపు విత్తనాలే తమ సేద్య ఫలితాలను మూలకారణంగా వారు విశ్వసిస్తారు. స్థానికంగా లభించే హెయిర్‌లూమ్ విత్తనాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకునేందుకు ఈ ఉత్సవాలు ఒక వేదికగా ఉపయోగపడతాయి. అంతేకాక, దేశీయమైన ఈ విత్తనాలను భద్రపరిచేందుకు, వైవిధ్యంతో కూడిన వాటిని అభివృద్ధి పరిచేందుకు ఇవి వేదికలుగా నిలుస్తాయి. నిర్మాణ్ సంస్థ ఈ ఉత్సవాలను విజయవంతంచేసేందుకు గత నాలుగు సంవత్సరాలుగా కృషి చేస్తోంది. కేవలం 2016 సంవత్సరంలోనే 700 మంది రైతులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సుమారు 60 రకాల హెయిర్‌లూమ్ విత్తనాల ప్రదర్శన జరిగింది. వాటిని రైతుల మధ్య పంపిణీ చేయడం సాధ్యమైంది. మరోసారి జీవవైవిధ్యంతో కూడిన ఈ ఉత్సవాల్లో మహిళలు చాలా కీలక బాధ్యతలు నిర్వహించారు.

## భూములపై హక్కుల సాధన

కుతియా కోండ్ తెగవారిని వేధిస్తున్న మరో సమస్య వారికి భూములపై హక్కులకు గుర్తింపులేకపోవడం. నిజానికి వారు చాలా సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్న భూములపై మాత్రమే కాకుండా వారికి కల్పతరువుల్లా ఉపయోగపడుతున్న స్థానిక సహజ వనరులపై కూడా వారి హక్కులకు సరైన గుర్తింపు లేదు. పైగా వ్యవసాయంలో మహిళల పాత్ర చాలా ముఖ్యమైనది కావడంతో వారికి చట్టబద్ధంగా హక్కులు కల్పించడం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. ఇక్కడి భూముల్లో చిరుధాన్యాల ఆధారిత సాగుకు అనుకూలంగా ఉంటుంది. ఈ దృష్ట్యా గ్రామస్థాయి సమావేశాలను ఏర్పాటుచేసి, అటవీ హక్కుల చట్టం గురించి అవగాహన కలిగించేందుకు, హక్కులకోసంఅనుసరించాల్సిన ప్రక్రియలను వారికి వివరించడం జరిగింది. ఈ మొత్తం కార్యక్రమాన్ని సామాజిక కార్యకర్తల (కమ్యూనిటీ వలంటీర్లు) సహకారంతో ప్రారంభించడమైంది. 89 కుటుంబాలు వ్యక్తిగతంగా హక్కు పత్రాలు అందుకోగలిగారు. మహిళలకు సంయుక్తంగా ఉమ్మడి హక్కు పత్రాలు అందించడం జరిగింది. ఈ విధంగా సామాజిక హక్కులను 15 కుతియా గ్రామాలకు ప్రయోజనంచేకూరింది. ఫలితంగా వారికి సమీపంలోని అడవులలో లభించే ఉత్పత్తులపై హక్కు లభించింది. ఒక విధంగా వ్యక్తిగతంగానూ/సామాజికగానూ అక్కడి వనరులు, భూములపై హక్కులకు గుర్తింపు దక్కడంవల్ల అక్కడి సహజ వనరులపై వారికి పూర్తి హక్కులు లభించినట్లయింది. అంటే ఆహార ఉత్పత్తి, ఆహార సాధికృత సాధ్యమైంది.

## ముగింపు పలుకులు

ఈ ప్రాంతంలోని రైతన్నలు అనుసరించిన సంప్రదాయక విధానాల కారణంగా దిగుబడి పెరగడమేకాదు, వారికి ఉన్న కొద్దిపాటి పొలం నుంచి ఫలసాయం చేతికి అందే అవకాశాలు కూడా గణనీయంగా మెరుగయ్యాయి. దేశీయ పంటల వైవిధ్యం అనుసరించడంతో వ్యవసాయ కార్యకలాపాలు మరో 45-60 రోజులపాటు కొనసాగించే అవకాశం లభించింది. ఇప్పుడు కుతియా కోండ్ తెగవారు ఆహారం విషయంలో దాదాపు స్వయం

## ఖండ్‌మాల్ బుర్లాంగ్ యాత్రలో ప్రతిబింబించిన విత్తన స్వేచ్ఛ

కుతియా కోండ్ సామాజిక వర్గాలు ఒడిశా రాష్ట్రంలోని ఖండ్‌మాల్‌లో వారం రోజులపాటు విత్తన ఉత్సవాలను ప్రతీ ఏటా ఘనంగా నిర్వహించుకుంటాయి. సంప్రదాయకంగా జరిపే ఈ ఉత్సవాలు సాధారణంగా ఏటా ఫిబ్రవరి-మార్చి మధ్యకాలంలో గ్రామాలలో ఏర్పాటు చేసుకుంటారు. గత సంవత్సరం (2017లో) మార్చి 5న బేల్‌గఢ్ గ్రామపంచాయతీలోని తౌకాల గ్రామంలో (ఖండ్‌మల్ జిల్లా తుముడిబంధా బ్లాక్‌లో ఉంది) జరిగింది. అయిదు గ్రామ పంచాయతీల పరిధిలోని స్థానిక రైతు వర్గాల నుంచి సుమారు 600 మంది ఆదివాసీ రైతులు ఇందులో పాల్గొన్నారు.

కుతియా కోండ్ మహిళలు తమ నెత్తిపై విత్తన కుండలతో జరిపిన ఊరేగింపుతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సుసంపన్నమైన తమ విత్తన సంపదను వారు ఈ విధంగా ప్రదర్శించారని చెప్పవచ్చు. సుమారు 90 రకాల విత్తనాలు - వాటిలో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనె గింజలు - ఉన్నాయి.

ఆదివాసీ తెగకు చెందిన ఈ రైతన్నలకు ఇదో మంచి అవకాశం. ఈ సమయంలోనే వారు తాము తరతరాలుగా అనుసరిస్తున్న సేద్య విధానాలలోని ఉత్తమమైనవాటినీ, తమ అనుభవాలను, సంస్కృతిని పరస్పరం తెలియజేసుకునేందుకు ఈ ఉత్సవాలలో సాధ్యమవుతుంది. ఈ సందర్భంలో మహిళా రైతులు తమకు ఏ విధంగా తమ కాళ్ళపై నిలబడే శక్తి లభిస్తున్నదో వివరించారు. దేశీయమైన చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలకు సంబంధించిన విత్తన సంరక్షణ విధానాలను వివరించారు. సంప్రదాయంగా తాము అనుసరిస్తున్న సేద్య విధానాలలోని ప్రత్యేకతలను, జీవ వైవిధ్యం సంరక్షణలో తాము అనుసరించే పద్ధతులను వివరించారు. ఇవన్నీ వారికి తరతరాలుగా సంక్రమిస్తున్నవే కావడం గమనార్హం.



కుతియా కోండ్ తెగ వారు అనుసరిస్తున్న విధివిధానాలను మరింత విస్తృతంగా ప్రచారం చేసేందుకు నిర్మాణ్ సంస్థ తన వంతు చేయూతనిచ్చింది. నిర్మాణ్ సంస్థ డైరెక్టర్ శ్రీ ప్రశాంత్ మొహంతీ, ఆత్మ సంస్థ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ హేమంత్ దాస్, ఫ్రీలాన్స్ జర్నలిస్టు శ్రీ దిలీప్ సుబుద్ధి, ప్రమోద్ దాస్ సామాజిక కార్యకర్త శ్రీ బసంత్ నాయక్, ధన్ ఫౌండేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీ బిజయ్ నాయక్ ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. జీవవైవిధ్య అంశాలలో వారు రైతులకు తగిన మార్గదర్శకం చూపించారు. సనతౌకల గ్రామానికి చెందిన శ్రీమతి రష్మితా మాఝీ, పాకూర్ గ్రామానికి చెందిన శ్రీమతి సుశాంతి మాఝీ, శారదాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి బుదులీ పల్మాఝీ, బతాబాడి గ్రామానికి చెందిన మోనాలీ పతాజోషీ, దేవ్‌గడ, కాలాం గుడా గ్రామాలకు చెందిన మహిళారైతులకు ఈ ఉత్సవాల్లో సత్కరించడం ఒక విశేషం.

కుతియా కోండ్ తెగ వారి సంప్రదాయక నృత్యంతో ఉత్సవాలు ముగిసాయి. ఈ ఉత్సవాలు వేదికగా కుతియా కోండ్, కోండ్ సామాజిక వర్గాల రైతులు తమ దేశీయ విత్తన సంపదను, అనుభవాలను పరస్పరం అందజేసుకున్నారు.

సమృద్ధిని సాధించుకునే స్థాయికి చేరుకున్నారు. ఇందుకు నిర్మాణ్ సంస్థ అందించిన ప్రోత్సాహకాలు మంచి ఫలితాలను చూపించాయి. ముఖ్యంగా మహిళలను చిరుధాన్యాల ఆధారిత సేద్యం వైపు మళ్లించడంతో పాటు జీవ వైవిధ్యం విషయంలో వారిలో కలిగించిన అవగాహన ఇందుకు ప్రధాన కారణం అని చెప్పాలి. ఇక్కడ కుతియా కోండ్ తెగ రైతులు అనుసరించిన విధానాలు వ్యవసాయ రంగంలో ఇతర ప్రాంతాలలో ఎదురవుతున్నసమస్యలకుపరిష్కారంచూపించగలవుఅనటంలో సందేహంలేదు.


### ధన్యవాదాలు

మిల్లెట్స్ నెట్‌వర్క్స్ ఆఫ్ ఇండియా (మినీ), యాక్షన్‌ఎయిడ్ సంస్థల నుంచి ఖండ్‌మాల్ జిల్లాలో చేపట్టిన ఈ కృషికి లభించిన సహాయ సహకారాలకు నిర్మాణ్ సంస్థ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నది. అదే సమయంలో వ్యవసాయ విధానాల నిపుణులు డాక్టర్ నిగమానంద స్వైయిన్ అందించిన విలువైన సమాచారానికి కృతజ్ఞతలు. ◆



**Prasant Mohanty**
Executive Director

NIRMAN, S-3/751-Niladri Vihar, P.O.: Saileshree Vihar, Bhubaneswar - 751021, India.
Email : prasant@nirmanodisha.org
Website : http://www.nirmanodisha.org



ఆంగ్లమూలం :
లీసా ఇండియా, సంపుటి 19, సంచిక 1, మార్చి 2017.

# ఆహార సాధికారతకు రక్షణ ఇస్తున్న కృషీవలులు

## పెద్ద కంపెనీల పెత్తనాన్ని ప్రతిఘటిస్తున్న వాస్తవం

### ది ఫుడ్ సావరీనిటీ అలియెన్స్ – ఇండియా

**ఆహార రంగంలో సాధికార ఆధిక్యత సాధన అనేది ఇప్పుడు ప్రపంచానికి అత్యవసరమైనది. ఆహార రంగంలో సాధికారత సాధించగలిగినప్పుడే అణచివేతలు, అసమానతలతో కూడిన ఈ సమాజం వాటి నుంచి విముక్తి సాధించగలుగుతుంది. అన్ని వర్గాల జీవితాల్లోనూ, ఇంటింటా ఆహార హక్కు అందుబాటులోకి రావాలంటే ఇదే ఏకైక మార్గం. అందులో భాగంగానే స్వతంత్రమైన, ఆహార ఉత్పత్తి, వ్యవసాయ విధానాలు స్పష్టంగా రూపొందించుకునేందుకు వీలవుతుంది. పటిష్టమైన ఆహార ఉత్పత్తి వ్యవస్థ, సేద్య విధానాలు సిద్ధం చేసుకోగలిగినప్పుడే కార్పొరేట్ రంగం గుప్పెట్లో చిక్కుకున్న ఆహారోత్పత్తి, వ్యాపార వ్యవస్థలను ప్రతిఘటించడం సాధ్యమవుతుంది. ఈ విధంగా ప్రతిఘటన, హక్కుల రక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న సంస్థ ది ఫుడ్ సావరీనిటీ అలియెన్స్ ఇండియా.**

ఆహారం అంటే ఒక్కో వర్గంలోని వారికి ఒక్కోరకమైన అర్థం ఉంటుంది. ఈ రోజుల్లో మనకు మనం తీసుకోవాల్సిన ఆహారంపైకానీ, ఆహారవ్యవస్థలపైకానీ, ఆహారపరమైనసంస్కృతిపై కానీ మనకు ఎలాంటి అజమాయిషీ ఉండటంలేదు. ఆహారం తీసుకునే విషయంలో మన నిర్ణయాలు సాధారణంగా - మనం ఏం తింటున్నాం, దానిని ఎలా తయారుచేస్తున్నారు, పంపిణీ చేస్తున్నారు. ప్యాకేజీ చేస్తున్న విధానాలు, మార్కెట్‌లో విస్తృతంగా లభిస్తున్న తీరుతెన్నులు, వాటిని మన ముందు అందిస్తున్న విధివిధానాలు - వంటివి అన్నీ కూడా కొద్దిపాటి సంఖ్యలో ఉన్న కార్పొరేట్ సంస్థలు ఖరారు చేస్తున్నాయి. అలాంటి కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వాల నుంచి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు లభిస్తున్నాయి. హరిత విప్లవం, శ్వేత విప్లవం పేర్లతో వ్యవసాయ రంగంలోనూ, పాల ఉత్పాదనలోనూ చోటు చేసుకున్న మార్పులు మన ఆహార రంగంపై పారిశ్రామికీకరణ ప్రభావానికి కారణమవుతున్నాయి. దీనికి 1990 దశకంలో ప్రవేశ పెట్టిన ఆర్థిక సంస్కరణలు కూడా చేయూతనిచ్చి ప్రోత్సహించింది. పర్యవసానంగా ఆహార రంగంలో పెట్టుబడిదారీ వ్యవస్థ రంగ ప్రవేశం చేసింది. వ్యవసాయం వ్యాపారంగా మారింది. ఆహార రంగంలో సామ్రాజ్యాలు ఏర్పాటు చేసుకున్న కొన్ని సంస్థలు మనకు కావాల్సిన ఆహారాన్ని, వాటి వినియోగాన్ని,



ఆహారంలో భాగంగా ఏయే పదార్థాలకు ఏయే కాలాల్లో ఏయే విధంగా ప్రాధాన్యత ఇవ్వాలనే విషయం సాధారణంగా ఆయా వర్గాలు నిర్ణయించుకుంటాయి......

పంపిణీవ్యవస్థలనుకూడా తమచెప్పుచేతల్లో కట్టిపడేసుకున్నాయి. వాటి ఫలితమే ఇవాళ్టి మన ఆహారపు అలవాట్లు, ఆలోచనలు, ఇతర దేశాల అలవాట్ల ప్రభావం మన నిత్య జీవితంలో కీలకంగా మారిపోయాయి. ఒకప్పుడు స్వయంసమృద్ధితో స్వతంత్రంగా జీవించిన రైతన్న ఇవాళ సామాన్య వినియోగదారుడుగా మారిపోయాడు. వారు ఉత్పత్తి చేసిన వాటినే వాళ్లు మార్కెట్‌లో కొనుక్కోవలసిన పరిస్థితిలో జీవిస్తున్నారు. ఎరువులు, క్రిమి సంహారకాలు, విత్తనాలు, చివరికి జన్యుపరంగా ఆధునీకరించిన (జెనటిక్లీ మోడిఫైడ్) వంగడాలను యాంత్రికీకరించిన అనంతరం మార్కెట్‌లోకి వస్తే వాటినే ఉపయోగించుకునే స్థితిలో మగ్గుతున్నాడు. బడా కంపెనీలకు బానిసగా మారిపోయాడు. అతి తక్కువ కూలీకి పనిచేసే నౌకరుగా మిగిలాడు. బడా సంస్థలు వారి శ్రమను నిలువుగా దోపిడీ చేస్తూ పారిశ్రామీకరించిన ఆహారం తయారీకి ఉపయోగించుకుంటున్నాయి. చివరకు అప్పుల ఊబిలో ఇరికించేస్తున్నారు. ఈ మొత్తం క్రమంలో ఒకప్పుడు వైవిధ్యంతో కూడిన పర్యావరణహితకరమైన సేద్యం చేస్తూ వచ్చిన పంట భూములు ఏకపంట సేద్యంలో విలవిలలాడుతున్నాయి. వరి, పశువులకు / పౌల్ట్రీ రంగంలో దాణాగా ఉపయోగపడే పారిశ్రామిక మొక్కజొన్న, కాఫీ, జీడిపప్పు, రబ్బర్ తోటలు, అంతూపొంతూలేని విస్తీర్ణంలో ఉల్లి సాగు, టమోటాలు, మిర్చి, చెరకు, ఇంకా ఇతర రకాలైన ఏక పంట సాగు భూములుగా మారిపోతున్నాయి. రైతన్న ఆరుగాలమూ కష్టపడి సాగు చేసిన ఫలసాయాన్ని ఆయా కంపెనీలకే అమ్మివేసుకుని తన అవసరాలను తీర్చుకోవాల్సి వస్తున్నది. ఈ కంపెనీలే ఆహారరంగ మార్కెట్లపై పూర్తి ఆధిపత్యం

తెలంగాణలోని సగటు జీవితాల్లో దక్కన్ భూముల్లో పెంచి పోషించే గొర్రెలే కీలక పాత్ర వహిస్తాయి.



చెలాయిస్తున్నాయి. ఈ తరహా వాణిజ్య ప్రయోజనాల ఆహార గొలుసుకట్టు కార్యకలాపాలు ఇప్పటివరకూ సమాజంలో చాలా తరాలుగా నెలకొని ఉన్న అసమానతలను మరింత పెంచడానికి మాత్రమే ఉపయోగపడ్డాయి. ఒక రకంగా మన భూగోళం మొత్తం మీద సహజసిద్ధంగా ఇన్నేండ్లుగా ప్రజలకు సురక్షితమైన వ్యవస్థలుగా నెలకొంటున్న వ్యవస్థలను, సుప్రతిష్టంగా సాగుతున్న సేద్య విధానాలను భ్రష్టుపట్టిపోయాయి. ప్రకృతితో కలిసిమెలిసి సాగుతున్న సాంస్కృతిక, మానసిక, ఆధ్యాత్మిక సాన్నిహిత్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. మనవైన మన సొంత విత్తనాలను, స్థానిక వంగడాలను, సారవంతమైన భూములను, సస్యశ్యామలం చేస్తున్న నీటి వనరులు, స్వచ్ఛమైన గాలి, సేద్య పరిజ్ఞానం ప్రజల ఆరోగ్య సాభాగ్యం స్వతంత్ర్యంగా వ్యవహరించగలిగే మన నిర్ణయాధికారాన్ని మనకు దక్కకుండా పోతున్నాయి.

భయంకరంగా కనిపించే ఈ విధ్వంసం చాటునే కొన్ని చోట్ల వాటిని ప్రతిఘటించే విత్తన మొలకలు ఆదివాసీలు, దళితులు, సాధారణ రైతన్నలు, తోటల పెంపకదారులు, మత్స్యకారులు, ఇంకా ఇతర సహ కార్యకర్తల రూపంలో చిగురిస్తూనే ఉన్నాయి. వీరి నిరంతర కృషి ఫలితంగానే స్థానికంగా లభించే వనరులపై సాధికారతను, ఆహార రంగంలో ఆహారపు అలవాట్లు, జనజీవితాలలో పూర్వపు ఔన్నత్యం తిరిగి చోటు చేసుకుంటోంది. ది ఫుడ్ సావరీనిటీ అలయెన్స్, ఇండియా (ఎఫ్ఎస్ఏ) అలాంటి వారికి అండగా నిలుస్తూ, వారు చేపట్టే ప్రతిఘటనకు, హక్కుల సాధన ప్రయత్నాలకు తోడ్పాటు అందిస్తున్నది. ఇలాంటివి మరెన్నో ఉన్నాయి. ఈ అలయెన్స్ 2013లో ఏర్పాటైంది. ఆహార రంగంలో సార్వభౌమత్వాన్ని, ఆ రంగంలో అన్ని వర్గాల హక్కులను కాపాడేందుకు, నేలతల్లి విశిష్టతను, భవిష్యత్ తరాల వారి హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా ఈ అలయెన్స్ ఏర్పడింది. ఆహార రంగంలో సాధికార ఆధిక్యత సాధన అనేది ఇప్పుడు ప్రపంచానికి అత్యావసరమైనది. ఆహార రంగంలో సాధికారత సాధించగలిగినప్పుడే అణచివేతలు, అసమానతలతో కూడిన ఈ సమాజం వాటి నుంచి విముక్తి సాధించగలుగుతుంది. అన్ని వర్గాల జీవితాల్లోనూ, ఇంటింటా ఆహార హక్కు అందుబాటులోకి రావాలంటే ఇదే ఏకైక మార్గం. అందులో భాగంగానే స్వతంత్రమైన, ఆహార ఉత్పత్తి, వ్యవసాయ విధానాలు స్పష్టంగా రూపొందించుకునేందుకు వీలవుతుంది. పటిష్టమైన ఆహార ఉత్పత్తి వ్యవస్థ, సేద్య విధానాలు సిద్ధం చేసుకోగలిగినప్పుడే కార్పొరేట్ రంగం గుప్పెట్లో చిక్కుకున్న ఆహారోత్పత్తి, వ్యాపార వ్యవస్థలను ప్రతిఘటించడం సాధ్యమవుతుంది.

## ఆహార సాధికారతకు మనముందున్న మార్గం

మేం అనుసరిస్తున్న ఉద్యమంలో ముఖ్యమైన అంశం - ఆహార సార్వభౌమత్వానికి సవాలుగా నిలిచిన శక్తులకు సంబంధించినంతవరకు ఆయా ప్రాంతాల సామాజిక కార్యక్రమాలు - వాటికి స్పందించే తీరుతెన్నులు - ప్రతిక్రియలను గుర్తించి వాటిని విస్తృతంగా అధ్యయనం చేయడంతోపాటు సంస్కరణలకు చేపట్టవలసిన కార్యాచరణను నిర్ణయించి ఉద్యమరూపంలో ముందుకు నడిపించడమే. సామాజిక ఆహార సార్వభౌమత్వానికి అవసరమైన ప్రణాళికను రూపొందించినప్పుడే వాటిని అమలు చేసేందుకు అవసరమైన రాజకీయపరమైన కార్యాచరణ కూడా ఖరారైంది. ముందుగా స్థానిక ఆదివాసీల జీవనక్రమాన్ని, చిన్న, సన్నకారు రైతన్నలు, తోటల పెంపకందారులు అనుసరించే సేద్యప్రక్రియలను, వారిలో నిక్షిప్తమై ఉన్న సంప్రదాయక సేద్య పరిజ్ఞానాన్ని, పరిగణనలోకి తీసుకుని ప్రణాళికను రూపొందించవచ్చు. ఈ ప్రణాళికలో భాగంగా సహజ వనరులైన భూమి, నీరు, అడవులు, సరిహద్దులు, జీవ వైవిధ్యం, విత్తన సంపద, విభిన్న వంగడాల ప్రత్యేకత, సేద్య నైపుణ్యాంవంటివాటితో పాటు భూసారం గురించి అంచనాలు సిద్ధం చేయడం, మొక్కల పెరుగుదల తీరును నిర్ధారించడం ముఖ్యమైన అంశాలు. అంతేకాక, ఉత్పత్తి చేసిన ఆహారం తీసుకునే అలవాట్లు, పరస్పరం ఆరోగ్య రక్షణకు తోడ్పడడం, వారి సాంస్కృతిక అవసరాలకు తగినట్టు ఉత్పత్తి చేయడం, అదే సమయంలో పర్యావరణకు మేలు చేకూర్చే విధానాలు సూచించడం, మేలు రకం విత్తనాలు సమకూర్చడం, వినిమయ పశుసంతతిని పెంపొందించడం అవసరం. ఇందుకోసం స్థానికంగా లభించే పశు సంతతిని పరిరక్షిస్తూ వారందరికీ అందుబాటులో ఉంచడం

అవసరం. శ్రమశక్తిని పరస్పరం అందించుకోవడాన్ని ప్రోత్సహిం చాల్సి ఉంటుంది. నైపుణ్యాలను, ఉత్పత్తులను అందరి వినియోగానికి అందజేయటం కూడా ముఖ్యమే. అప్పుడే ఉత్పత్తిదారులను, వినియోగదారులను ఒక చోటికి చేర్చడం సాధ్యమవుతుంది. స్థానిక మార్కెట్లను పటిష్టం చేయడం వీలవుతుంది. అలా చేయడం వల్లనే వైవిధ్యాన్ని, పూర్వపు ఆహార అలవాట్లను పునరుద్ధరించడం సాధ్యమవుతుంది. ఈ విస్తృత కార్యకలాపాలలో అలయెన్స్ రైతులకు తోడుగా నిలుస్తోంది. వేర్వేరు ప్రాంతాల మధ్య విత్తనాల మార్పిడికి సహకరిస్తోంది. ఒకచోట దాదాపు కనుమరుగైన విత్తనాలను ఇతర ప్రాంతాల నుంచి అందించడంలో తోడ్పడుతోంది. ఈ విషయంలో పూర్వపు అలవాట్లను పునరుద్ధరించుకోవాలన్న ఆలోచన ఆయా ప్రాంతాలలోని రైతుల్లో పెంపొందిస్తోంది. ఆహార రంగంలో సాధికారత సాధించడం ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధించవచ్చునని అలయెన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో సమాజంలో పాతుకుపోయిన కుల, వర్గ అసమానతలను, పితృస్వామ్యపు పెత్తనాన్ని నిర్మూలించాలని అలయెన్స్ ఆశిస్తోంది.

స్థానిక సామాజిక వర్గాల నాయకుల్లో పరిజ్ఞానం విషయంలో తరాల అంతరాలను తొలగించడం చాలా ముఖ్యం. అందుకోసం ఒకతరం నుంచి తరువాతి తరానికి విజ్ఞానాన్ని అందిచడంతోపాటు వాటిని నేర్చుకునే అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ముఖ్యంగా పెద్దల నుంచి యువకులు, మహిళలు కూడా ఈ నైపుణ్యాలను నేర్చుకోవాల్సి ఉంటుంది. అనుభవం ఉన్న పెద్దల వెంట తిరుగుతూ వారు సేకరించే దుంపలు, ఔషధ మొక్కలు, పండ్లు, కాయలు, విత్తనాలను గమనిస్తూ ఆ నైపుణ్యాలను సమకూర్చుకోవడం అవసరం. సామాజిక విత్తన బ్యాంకుల నిర్వహణ గురించి, స్థానికంగా లభించే వ్యవసాయ పనిముట్లను ఉపయోగించడంలో కూడా నేర్పు సాధించాలి. ఆహార పదార్థాలలో వైవిధ్యాన్ని పరిరక్షించుకుంటూ, స్థానికంగా సంప్రదాయంగా వస్తున్న ఉత్సవాలను, వేడుకలను, జాతరలవంటి వాటిని నిర్వహించే మెళకువలు నేర్చుకోవాలి. ఆయా సందర్భాల్లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య, సంగీత నాటకాల వంటి వాటిని అభ్యాసం చేస్తూ ఉండాలి. అవసరమైన వంటావార్పులపై అవగాహన పెంపొందించుకోవాలి. అప్పుడే జీవనక్రమం, సేద్యక్రమం సాఫీగా సాగుతూ మన దైనందిన కార్యకలాపాలను సక్రమంగా పాటించగలిగే అలవాటు బలపడుతుంది. ప్రచారాలు, జాతరలు, ఆహార రంగంలో సాధికారత సాధన సదస్సులు, సామాజిక కార్యకలాపాలపై పరిశోధనలు, అనుభవాలను పరస్పరం మార్పిడి చేసుకునే అవకాశం కలుగుతుంది. సామాజిక కార్యకలాపాల అధ్యయనం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రధాన స్రవంతిలోని మీడియా, ప్రముఖ జర్నల్స్ సాయంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమాచార బదిలీ అవకాశాలు మెరుగవుతాయి. ఫలితంగా సమష్టితత్వం, ఉమ్మడి కార్యాచరణ సాధ్యమవుతుంది.

ఆహార రంగంలో సార్వత్రిక అధికారాన్ని సాధించేందుకుగాను అలయెన్స్ సమన్వయంతో ఉమ్మడిగా కార్యాచరణను రూపొందించింది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఆదివాసీ ప్రాంతాలలో ఆదివాసీల సామాజిక వర్గాల సహకారంతో గ్రామస్థాయి కౌన్సిల్స్‌ను ఆదివాసీ ఐక్య వేదిక పేరున ఏర్పాటు చేసి, వారి స్వంత భూములపై హక్కులను, ప్రాదేశిక ప్రయోజనాలను చట్టబద్ధంగా షెడ్యూల్డ్ ఏరియాలకు పంచాయతీల విస్తరణ చట్టం - (PESA 1996) అటవీ హక్కుల చట్టం 2006 కింద సాధించేందుకు కృషి ప్రారంభించింది. ఆదివాసీల ప్రాంతాలలో కూడా పారిశ్రామిక ఆహారోత్పత్తి ప్రారంభమై ఇప్పటికీ తీవ్ర దుష్ప్రభావాలకు కారణమైంది. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాలోని చెంచు ఆదివాసీ తెగలవారు ప్రభుత్వ రాయితీల ప్రలోభానికి గురయ్యారు. జీఎంఓ బీటీ పత్తి సాగు చేపట్టారు. ఆహార పదార్థాల ఉత్పాదన తగ్గిపోయింది. భూసారం క్షీణించిపోయింది. ఒకప్పుడు తేనె పుట్టల పెంపకం పవిత్రమైనదిగా ఉండేది. ఇప్పుడు అది కనుమరుగైపోయింది. అందుకు ప్రధాన కారణం ఆదివాసీలు పెద్ద ఎత్తున క్రిమిసంహారకాలను ఉపయోగించడమే. అలాంటి సమయంలో విమర్శనాత్మకమైన ఆత్మపరిశీలన, చర్చల తరువాత అక్కడి సామాజిక వర్గం ప్రత్యామ్నాయ ఆహార పదార్థాల సేద్య కార్యకలాపాల క్రమాన్ని పూర్తిగా మార్చివేసుకున్నారు. తమదైన వృక్షజంతుజాలపు జాడలను గుర్తించారు. జీవ వైవిధ్య ప్రాముఖ్యాన్ని అవగాహన చేసుకున్నారు. తమ పరిసరాల్లో గతంలో నిరంతరం ఘనంగా నిర్వహించుకునే ఉత్సవాలను, వేడుకలను తిరిగి చేపట్టారు. ఇది చాలా ప్రయోజనాలు సంపాదించిపెట్టింది. ముఖ్యంగా అడవులతో వారికి ఉన్న సాన్నిహిత్యాన్ని తిరిగి పునరుద్ధరించుకోగలిగారు. వాతావరణంలో మార్పులకు అనుగుణంగా అడవుల్లో విస్తృతంగా లభించే తమ ఆహారపు మూలాలను కనుగొన్నారు. వాటి గురించి బాగా ఆలోచించి, చర్చల ద్వారా మెరుగైన ప్రత్యామ్నాయ వ్యూహాలను సిద్ధంచేసుకోగలిగారు. ఈ మార్పులు ముఖ్యంగా పత్తి సాగు చేపట్టిన రైతులను బాగా ఆకర్షించింది. వారు కూడా తిరిగి పూర్వపు పద్ధతిలో ఆహారోత్పత్తికి అధికంగా ప్రాధాన్యం ఇవ్వటం ప్రారంభించారు. ఫలితంగా సహజసిద్ధంగా ఇదివరలో జరుగుతూ వచ్చిన పరాగసంపర్కం ప్రక్రియ ప్రకృతిలో తరిగి చురుగ్గా సాగడం మొదలైంది. ఫలితంగా తిరిగి తేనె పురుగుల పెంపకం చురుగ్గా సాగుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో దళిత మహిళా సంఘం



*విత్తన వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్న మహిళలు*

స్థానిక ఆదివాసీ ప్రజల భూ హక్కుల కోసం పోరాటం సాగిస్తోంది. ఒకప్పుడు తమ ఆధీనంలోనే ఉండిన భూములపై హక్కులను తిరిగి సాధించడం, దానిని పర్యావరణహితకరంగా సేద్యంలోకి తీసుకురావటం, సంప్రదాయక వ్యవసాయ పరిజ్ఞానాన్ని తిరిగి వాడుకలోనికి తీసుకురావటం, భూసారాన్ని కాపాడేందుకు తరతరాల నుంచి వస్తున్న విధానాలను, అనుభవాలను, నైపుణ్యాలను తిరిగి ఉపయోగంలోకి తేవడంతోపాటు ఆహారపు అలవాట్లలో పూర్వపు వైవిధ్యాన్ని సమకూర్చుకోవడం లక్ష్యాలుగా వారి పోరాటం సాగింది. పితృస్వామ్యంపైనా, పురుషాధిక్యత, హింస, దౌర్జన్యాల నుంచి, వివక్షాపూరిత విధానాల నుంచి పూర్తి రక్షణ కోసం ఇక్కడి మహిళల పోరాటం పెద్ద ఎత్తున సాగింది. ఇవాళ అక్కడి మహిళలు తమకు సంక్రమించిన నేలపైనే పండించిన ఆహారాన్ని స్వయంగా మార్కెట్‌లోకి తీసుకురాగలుగుతున్నారు. పూర్తి ప్రయోజనాలు అందుకోగలుగుతున్నారు.

అదే విధంగా డెక్కనీ గొర్రెలమేకల పెంపకందారుల సంఘం స్థానికంగా వృద్ధిచేసిన నల్లటి ఊలునిచ్చే దక్షిణ ప్రాంత గొర్రెల జాతిని, సంరక్షించే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ గొర్రెల జాతిని కాపాడడం ఆ ప్రాంతంలోని వారి జీవనోపాధులకు చాలా ముఖ్యమైన అంశం. వీటి మాంసం ఆహారంగా ఉపయోగిస్తారు. వీటి వ్యర్థాలను ఎరువుల తయారీలో వినియోగిస్తారు. గొంగళీలు తయారుచేయడానికి అవసరమైన ఊలు వీటి నుంచి లభిస్తుంది. 90వ దశకం మధ్యలో ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా వేగంగా తక్కువ కాలంలోనే ఊలును ఇవ్వగలిగే కోస్తా ప్రాంతానికి చెందిన నెల్లూరు జాతి గొర్రెల పెంపకాన్ని పెద్ద ఎత్తున చేపట్టవలసి వచ్చింది. ఈ గొర్రెలు మిగిలిన తరహా గొర్రెలకన్నా ఎక్కువ పుష్టిగా ఉండడం మరో ప్రయోజనం. ఈ గొర్రెలకున్న మరో విశేషం ఏమిటంటే వీటిపై ఊలు వంటిది కాకుండా వెంట్రుకల వంటివి పెరుగుతాయి. ఒకప్పటి గొర్రెల జాతిని పునరుద్ధరించేందుకు ఈ సంఘం విశేషంగా కృషిచేసింది. ఇతర మిశ్రమ జాతి గొర్రెల పెంపకందారులను కూడా స్థానిక జాతి పెంపకానికి ప్రోత్సహించిది. గొర్రెలను తమ పరిసర అడవుల్లో మేతకు వదిలే హక్కులను సాధనకు, స్థానిక అటవీ ప్రాంతాలలో తుమ్మచెట్లు (acacia) పెంచుకునే స్వేచ్ఛకోసం, ఉమ్మడి మేతకు గడ్డి మైదానాలను కాపాడుకునేందుకు పనిచేసింది. అదే సమయంలో పశువైద్య రంగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు ఒత్తిడి తీసుకొస్తోంది. సంఘం కృషి కారణంగానే స్థానిక ప్రజల ఆహార సాధికారత అందుబాటులోకి వస్తోంది. మేలు రకానికి చెందిన దక్కనీ జాతి గొర్రెల పెంపకం తిరిగి చురుగ్గా సాగుతున్న కారణంగా సంప్రదాయకంగా వస్తున్న ఒకప్పటి గొంగళ్లు మళ్లీ ప్రజలకు లభిస్తున్నాయి. స్థానిక మార్కెట్లలోనే కాకుండా ప్రత్యేకంగా ఏర్పాటుచేసే ప్రదర్శనల్లో ఇవి ఇప్పుడు అమ్మకానికి వస్తున్నాయి. ఈ విధంగా వారికి అధిక ధరలు రావడంతోపాటు వారి ఉత్పత్తి వ్యయంలో క్రాస్ సబ్సిడీలు లభిస్తున్నాయి.

2011లో శ్రీ గోపీ రైతు సంఘం ఆవిర్భవించి కార్పొరేట్ రంగ పాడి ఉత్పత్తుల ప్రాసెసింగ్ సంస్థలకు అడ్డుకట్టవేసే బాధ్యతను చేపట్టింది. అందుకోసం ఈ సంఘం స్వతంత్రంగా మిల్క్ మార్కెట్ ప్రారంభించింది. ప్రారంభంలో కేవలం రోజుకు ఆరు లీటర్ల పాలు ఉత్పత్తి చేస్తూ వచ్చిన ఈ సంఘం ఇప్పుడు 600 లీటర్లు సేకరించి విక్రయించగలుగుతోంది. వారికి పరిసరాల్లోని 5 గ్రామాలకు చెందిని 80 మంది రైతులు పాలు సరఫరా చేస్తుంటారు. సేకరించిన పాలను స్థానికంగా ఉండే పాఠశాల విద్యార్థులకు, మదనపల్లి పట్టణంలోని సుమారు 150 మంది ఇతర వినియోగదారులకు పంపిణీ చేస్తున్నారు. సంఘంసభ్యులు, వినియోగదారులు సమష్టిగా పాల ధరలను ఖరారు చేసుకుంటారు. ఈ రైతన్నలు సాగుచేసే మరి కొన్ని ఆహార పంటల ఉత్పత్తులు... చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కాయగూరలను కూడా కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తారు. మిగులు భాగాన్ని శుద్ధి చేసి సమీపంలోని ఆస్పత్రి సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుకాణంలో విక్రయిస్తారు. ఇటీవల వారు తాము పండించిన చిరుధాన్యాలను స్థానికంగా ఆహార ధాన్యాలను విక్రయించే దుకాణానికి సరఫరా చేయటం ప్రారంభించారు. చాలాకాలంపాటు నచ్చజెప్పిన తర్వాత వారు పండించిన చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను తన విక్రయశాలలో చేర్చడానికి అంగీకరించారు. ఫలితంగా స్థానిన వినియోగదారులు ఆరోగ్యానికి దోహదపడే పదార్థాలు అందుబాటుకు వచ్చాయి. ఈ విధంగా వారు స్థానికంగా ఉత్పత్తిచేసే వాటిని వారి నుంచి పూర్తి మద్దతు లభించింది.

పెట్టుబడిదారుల వ్యవస్థ ఆధారిత ఆర్థిక రంగంలో కీలకమైన మార్కెట్లపై గుత్తాధిపత్యాన్ని అలయెన్స్ అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. స్థానిక మార్కెట్లను అభివృద్ధిచేయాలనే సంకల్పంతో ఉంది. అప్పుడే ఉత్పత్తిపై ప్రజలకు పూర్తి హక్కు ఉంటుంది. వాటి ధరలను వారే నిర్ణయించగలుగుతారు. దోపిడీ వ్యవస్థకు ప్రతిరూపమైన అంతర్జాతీయ వాణిజ్య

దురాగతాలకు మూలమైన వ్యవస్థను అడ్డుకోవడంతోపాటు ప్రజల జీవనోపాధులకు పూర్తి రక్షణ సాధ్యమవుతుందని గట్టిగా విశ్వసిస్తోంది. ఈ కృషిలో - మనం పండించిన ఆహార పదార్థాలనే మన రోజువారీ ఆహారంలో భాగం కావాలి. మిగులు ఉంటే దానినే మార్కెట్‌లో విక్రయించుకోవాలి. అందుకోసం ఉత్పాదనలను నిల్వ ఉంచుకునేందుకు ఉత్తమ పద్ధతులు అనుసరించాలి. కరువు సమయాల్లో ఆ రకంగా నిల్వ చేసుకున్న ఆహార పదార్థాలనే ఉపయోగించుకోవాలి - అన్న ఆచరణ సాధ్యమైన మార్గదర్శకాలు రూపొందించింది. అన్నిటికన్నా ముఖ్యంగా స్థానిక మార్కెట్లలో వినియోగదారులతో సంప్రదింపులు జరపడం ద్వారా, వారి అవసరాలకు, జీవనోపాధులకు పూర్తి భరోసా ఇవ్వాలని అలయెన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

కమ్యూనిటీ ఉమ్మడిగా డీకాలనైజింగ్ కార్యాచరణపై మరో అధ్యయనం చేపట్టాల్సి వచ్చింది. దీనిని అలయెన్స్ భాగస్వామ్యంతో వర్కింగ్ గ్రూపులను ఏర్పాటు చేయడం ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ అధ్యయనంలో భాగంగా స్థానిక సమస్యలను అవగాహన చేసుకోవటం, వాటికి కమ్యూనిటీ పరంగా అంతర్గత చర్యలను నిర్వహించాల్సి వచ్చింది. స్థానిక స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ సృజనాత్మక కార్యక్రమాలను రూపొందించడం సాధ్యమైంది. ఈ కృషిలో న్యాయసాధన లక్ష్యంగా విస్తృత స్థాయిలో చర్చలకు ఆస్కారం ఇచ్చారు. ప్రస్తుతం అలయెన్స్ చేపట్టిన ఉద్యమం పాడి పరిశ్రమ రంగానికి పరిమితమై ఉంది. ఇటీవల గొడ్డు మాంసం విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిషేధపు ఉత్తర్వులపై కూడా దృష్టి పెట్టవలసి వచ్చింది. జన్యుపరంగా సంస్కరించిన పంటలను నిరోధించేందుకు, ఆదివాసీ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు కూడా కృషి జరుగుతోంది.

## ఉద్యమ నిర్మాణం

పాఠశాల, విశ్వవిద్యాలయాలలోని విద్యార్థులు, ఇతర బాల బాలికలకు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు ఆహారపరంగా సాధికారతను సాధించడం మా ఆశయాలలో ఒకటి. అందుకోసం ఆయా స్థాయిల్లో చర్చల ప్రాధాన్యతను గుర్తించాం. ఇందుకోసం పాఠశాలల్లోను, విశ్వవిద్యాలయాల్లోను మా ఉద్యమానికి కేంద్రమైన కుడాలి, తెలంగాణ (www.kudali.org) గ్రామంలోను పరస్పరం చర్చలు జరిపేందుకు ఏర్పాట్లు జరిగాయి. ప్రశ్నలు లేవదీయడానికి, సమస్య పూర్వాపరాలను విశ్లేషించేందుకు విమర్శనాపూర్వకంగా అధ్యయనం చేసేందుకు ఈ చర్చల్లో ఆస్కారం అందించడం జరిగింది. ఈ చర్చల ద్వారానే మన అందరి భవిష్యత్తూ ఆధారపడి ఉంటుంది. పర్యావరణ అనుకూలమైన సేద్యం సాధ్యమవుతుంది. ఈ విషయం వారికి అవగాహన కలిగించేందుకు వారి క్షేత్రాలను స్వయంగా సందర్శించడం జరిగింది. వారి పొలాల్లోనే సాగుచేసిన ఉత్పత్తులతో తయారుచేసిన ఆహార పదార్థాలను రుచి చూడటం జరిగింది. వైవిధ్యంతో కూడిన అక్కడి పరిసరాలను పరిశీలంచడం జరిగింది. అక్కడి వాతావరణం, పరిసరాలు, సంస్కృతి, ఆహారపు అలవాట్లు, ప్రజల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలు, వారికి ఆహార రంగంలో సాధికారత లభించకుండా అడ్డుపడుతున్న నిరోధక శక్తుల స్వభావాలను అధ్యయనం చేయడం జరిగింది. ఆయా పంట చేలల్లో మట్టిని సారవంతం చేసేందుకు, స్థానికంగా లభించే వ్యర్థాలు, పేడ వంటివాటిని, విత్తనాలను ఉపయోగించడంలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించడం జరిగింది. వారి అభిప్రాయాలను సేకరించేందుకు, అవగాహన కలిగించేందుకు వారికి సన్నిహితంగా అందుబాటులో ఉన్న కళారూపాలు, గేయాలు, నాటకాలు వంటి వాటిని విస్తృతంగా అనుసరించాల్సి వచ్చింది. ఆ మొత్తం కార్యక్రమాన్ని పాఠశాలల వరకూ, సమాజానికి చేరువగా తీసుకెళ్లడం (అంటే పర్యావరణ అనుకూల పద్ధతిలో కాయగూరల సాగును వారి ఆవరణలోనే, ఇండ్లలోనే చేపట్టేట్లు చూడటం) చాలా అవసరమని గుర్తించడం జరిగింది. అలా చేయడం వల్లనే దీని ప్రాముఖ్యాన్ని ఇండ్లలోని తల్లితండ్రులకు కూడా చేరవేయడం సాధ్యమని అనుకున్నాం. ఈ విధంగా మాత్రమే మనం మన ఆహారపు అలవాట్ల మీద వినియోగంమీద మనదైన సాధికారత సాధించగలుగుతాం.

డీకాలనైజింగ్, తరాల మధ్య, సాంస్కృతికంగా అంతరాలు తొలగించేందుకు విద్యాబోధన ప్రక్రియలో మార్పులు అవసరం. ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు ఆహార భద్రతకు, సాధికారతకు పెద్ద అడ్డంకులుగా మారాయి. ఈ నేపథ్యంలో మనం మార్గం మార్చుకుని స్వేచ్ఛ దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అప్పుడే మనకు ఆహార, వ్యవసాయ రంగాలలో వేళ్లూనుకున్న సామ్రాజ్యవాద ధోరణుల నుంచి విముక్తి సాధ్యమవుతుంది. మనకు స్వాతంత్ర్యం లభిస్తుంది. విభిన్నమైన ఆహారపు సంస్కృతులపై పూర్తి హక్కులు సంపాదించు కోగలుగుతాం. మన భవిష్యత్తు పరస్పరం సమన్వయంతో కళ్ల ముందుకు వస్తుంది. నేల తల్లిని సురక్షితంగా కాపాడవలసి ఉంటుంది. ◆

**The Food Sovereignty Alliance**
A-21, Sainikpuri, Secunderabad - 500094
Telangana, India
www.foodsovereigntyallicance.wordpress.com

ఆంగ్లమూలం :
లీసా ఇండియా, సంపుటి 19, సంచిక 1, మార్చి 2017.

# స్థానిక అనుభవాలే పశు సంతతికి శ్రీరామరక్ష

## పి. వివేకానందన్

**స్థానికంగా ఒకప్పుడు పేరు పొందిన ఆవులు, తదితర పశు జాతులు క్రమంగా అంతరించిపోతున్నాయి. అందుకు చాలా కారణాలే ఉన్నాయి. అయితే ఆయా ప్రాంతాలలో పశు పోషణపై ఆధారపడి వాటి రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న సామాజిక వర్గాలు కూడా అసంఖ్యాకంగానే ఉన్నాయి. వారి జీవితాలు పశు పోషణపై ఆధారపడినట్టే వారు తమకు జీవనోపాధిగా ఉన్న పశువుల జాతులను కాపాడుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వమూ, విధాన నిర్ణేతలు ఈ వాస్తవాన్ని గుర్తించి అటువంటి ప్రయత్నాలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతరించిపోతున్న స్థానిక పశువుల జాతులను కాపాడేందుకు ముందుకు రావాల్సి ఉంది.**

వివిధ భిన్నజాతులకుచెందినపశుజాతులకుమనదేశంనిలయంగా ఉంటున్నది. ఇవన్నీ స్థానికంగా వృద్ధి చెందుతున్నవే. పశుపోషణపైనే ఆధారపడి జీవితాలను నెట్టుకువస్తున్న కుటుంబాలు, తెగలు - కాశ్మీర్‌లో బఖరీవాలాలు, ఉత్తరాఖండ్‌లో వాన్ గుజ్జర్‌లు, హిమాచల్‌ప్రదేశ్‌లో గడ్డీ తెగవారు. రాజస్థాన్‌లో రైకా తెగ, గుజ్జర్లు, సింధీ ముస్లింలు, రాజ్‌పుట్‌లు, గుజరాత్‌లో మాల్ధారీలు, మహారాష్ట్ర, కర్నాటకలో గౌలి, ధన్‌గార్ తెగలు, తమిళనాడులో తోడాలు, కురుంబార్, కోణార్, బర్గూర్, లింగాయత్‌లు - అలాంటి వారిలో కొన్ని వర్గాల ప్రజలు. మన దేశంలో సుమారు 151 జాతుల పశువుల జాతులు రిజిస్టరై ఉన్నాయి. ఇంకా గుర్తించని పశువుల జాతులు మరెన్నో ఉండవచ్చు.

దేశంలో గడ్డి మైదానాలు, ఉమ్మడి భూములు, చెరువులు, అడవులు రోజురోజుకీ అంతరించిపోతున్న కారణంగా పశుసంపద ఆందోళన కలిగించే స్థాయిలో క్షీణించిపోతోంది. అందుకు చాలా కారణాలే ఉన్నాయి. ముఖ్యంగా స్థానిక జాతులు అంతరించిపోవటం వెనుక ఎన్నో కారణాలే కనిపిస్తాయి. సాంకేతిక విప్లవం జోరుగా సాగుతున్న ప్రస్తుత తరుణంలో పశువుల సహాయంతో సాగే అనేకానేక కార్యకలాపాలు ట్రాక్టర్లు, ఇంకా ఇతర పవర్ ఆధారిత యంత్రాల సహాయంతో జరగడం ఒక ప్రధాన కారణం. మరోవైపు, వ్యవసాయం లాభసాటి కావడంతో సాగు కార్యకలాపాలు చురుగ్గా సాగటంలేదు. అందువల్ల పల్లె ప్రాంతాల యువతరం ఉపాధి కోసం పట్టణాల బాట పడుతున్నారు. ఇది వ్యవసాయం మరింత నిర్లక్ష్యానికి గురవుతోంది. పశుపోషణ చేసే వారి సంఖ్య విపరీతంగా తగ్గిపోతోంది. ప్రభుత్వం కూడా గ్రామ ప్రాంతాలలో నెలకొన్న సంక్షోభ సమస్యను సరైన దిశలో పరిష్కరించకుండా శ్రామిక కొరతగా మారడానికే తోడ్పాటు అందిస్తోంది. ఇవన్నీ కలిపి చిన్న రైతులను, పశుపోషకులను తీవ్రంగా నష్టాలకు గురిచేస్తోంది.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా కొన్ని తెగల వారు అట్టడుగు స్థాయి నుంచి పశుపోషణను అభివృద్ధి చేసేందుకు, స్థానిక పశుజాతుల సంరక్షణకు నిరంతరం కృషి సాగిస్తున్న సంస్థల సహకారంతో తమ వంతు ప్రయత్నాలను చేపడుతూనే ఉన్నారు. అలాంటి వాటిలో ఒకటి సేవా అన్న పేరుతో ఏర్పాటైన స్వచ్ఛంద సంస్థ. ఈ సంస్థ సంప్రదాయక పశు సంతతిని కాపాడేందుకు



రామసామి కుటుంబం సుమారు 75 సంవత్సరాలుగా ఉంబలాచేరీ జాతి పశువుల జాతిని సురక్షితంగా కాపాడుతూ వస్తోంది.

శ్రమిస్తోంది. స్థానికంగా సంప్రదాయక పశుజాతులను సంరక్షిస్తున్న వ్యక్తులను ముందుగా గుర్తించి, వారు చేపడుతున్న కృషి తీరును డాక్యుమెంటీకరించడం జరిగింది. వారికి పశు జాతుల సంరక్షకుల పేరుతో సత్కారాలు అందించడం కూడా జరిగింది. ఈ విధంగా పశు జాతుల రక్షకులను సత్కరించడం అనే ప్రక్రియ 2009లో ప్రారంభమైంది. నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనెటిక్ రిసోర్సెస్, హనీబీ నెట్‌వర్క్‌ల సహకారంతో నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ సంయుక్తంగా ఈ బాధ్యతను నిర్వహించాయి.

గడచిన 7 సంవత్సరాల కాలంలో 150 ఉదంతాలను డాక్యుమెంట్లలో నిక్షిప్తం చేయడం సాధ్యమైంది. 2017లో ఉంబలచెరీ పశువుల జాతిని కాపాడినందుకు శ్రీ జి. రామసామి ఈ సత్కారం అందుకున్నారు. ఆయన విజయగాథను ఇక్కడ తెలుసుకుందాం.

## స్థానిక జాతులు – ఎన్నో ప్రయోజనాలు

శ్రీ జి. రామసామి వయసు 74 ఏండ్లు. ఆయన కుటుంబం పశుపోషణే జీవనాధారంగా తరతరాలుగా జీవిస్తోంది. వారు కుటుంబానికి ఏకైక ఆధారం పశుపోషణే. బాల్యం నుంచి ఆయన పశువుల పెంపకంలోనే గడిపేశారు. అప్పట్లో ఆయన తన తండ్రికి చేదోడువాదోడుగా ఉండేవారు.

సుమారు 75 సంవత్సరాలుగా వారు ఉంబలచెరీ పశుపోషణలోనే నిమగ్నమై ఉన్నారు. ఆయన తాతగారు శ్రీ సుబ్బరామయ్య ఇప్పట్లో అట్టుక్కరిమదు అనే జాతికి చెందిన ఉంబలచెరీ పశువును కేవలం రూ.80లకే ఒక పశు పోషకురాలి నుంచి కొనుగోలు చేశారు. ఈ జాతి పశువులకున్న ప్రత్యేక లక్షణం ఏమిటంటే వాటి ముఖంపై తెల్లటి చార ఉంటుంది. మిగిలిన దేహమంతా నెరిసిపోయిన నల్లటి రంగులో ఉంటుంది. కాళ్లపైనా, తోకపైనా కూడా తెల్లటి చారలుంటాయి. ఈ జాతి పశువుల్లో మరో నాలుగు ఉప తెగలున్నాయి. వాటిని అటుకరి, సూర్యకులతు మాదు, గణపతియన్ మాదు, వెన్న మాదు అని వాటిని వ్యవహరిస్తారు. ఈ నాలుగు తెగల పశువులను సంకరం కాకుండా కాపాడేందుకు ఆబోతులను కూడా అవే జాతికి చెందిన వాటిని పెంచుకుంటూ ఉంటారు.

ఈ రకం ఆవులు దాదాపు 9 నుంచి 12 సార్లు పాలని ఇస్తాయి. నాలుగో నెల తరువాత జతకూర్పు జరుగుతుంది. పాల రంగు పసుపులోకి మారిన వెంటనే పాలను తీయడం ఆపివేస్తారు. అయితే దూడలు పాలు తాగేందుకు అనుమతిస్తారు. దూడల్లో మగవి మూడేండ్లు అయ్యేసరికి ఆంబోతులుగా (నాలుగు పళ్లు ఏర్పడతాయి) సంయోగానికి అనువుగా మారతాయి. వాటికి ఈ సత్తా 10 నుంచి 12 ఏండ్ల వరకు ఉంటుంది. గతంలో ఆంబోతులకు ఎక్కువ డిమాండ్ ఉండేది. అప్పట్లో వాటిని తడి

### పశుజాతులను నిలకడగా ఉండే కారణాలు

- ఎంపిక చేసిన సంతతి వృద్ధి విధానాల నిర్వహణ, పశువుల ఉత్పాదకతను పెంపొందించే విధానాలను చేపట్టటం.
- పాడి ఉత్పత్తులను (పాలు, వ్యర్థాలు, మాంసం) విక్రయించడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవటం.
- పశువుల పెంపకం వ్యయం పరిమితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవటం.
- మిశ్రమ సేద్యంలో ఎక్కువగా పశువులను వినియోగించడం, ఫలితంగా బయటి నుంచి సాధనాలను తెచ్చి ఉపయోగించుకోవలసిన అదనపు ఖర్చును తగ్గించుకోవటం, రైతుల ఆదాయానికి భరోసా సమకూర్చడం.

నేలల్లో భూమిని దున్నడానికి కూడా ఉపయోగించేవారు.

ప్రస్తుతం ఈ కుటుంబం సుమారు 51 పశువులను (34 ఆవులు, 14 దూడలు, 3 ఆంబోతులను) సాకుతున్నాయి. పశుపోషణ వారికి అనేక ప్రయోజనాలు అందిస్తోంది. పాల ఉత్పత్తి రోజుకు ఒక్కో ఆవు ద్వారా 1.5 లీటర్ల నుంచి 4 లీటర్ల వరకు ఉంటున్నది. ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తున్నారు. బయట వారికి వాటిని విక్రయించడం లేదు. వారికి దూడల అమ్మకం ద్వారా ఆదాయం వస్తోంది. ఏటా 5 లేక ఆరు జతల దూడలను వారు విక్రయిస్తుంటారు. ఒక్కో దూడను రూ.12000 లేదా రూ.15000కు విక్రయిస్తుంటారు. పశువుల నుంచి పేరుకుపోయే వ్యర్థాలను సొంత వ్యవసాయ భూముల్లోనే ఉపయోగిస్తారు. ఎకరాకు 30 బండ్ల మేరకు ఈ విధంగా పశువ్యర్థాలను ఉపయోగిస్తారు. ఇది సాధారణ వినియోగానికన్నా దాదాపు మూడు రెట్లు ఎక్కువే. ఈ కారణంగా వాళ్లు తమ సేద్యం కోసం కేవలం సగం రసాయన ఎరువులను మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. సేంద్రీయ ఎరువుల వాడకం కారణంగా దిగుబడి ఎక్కువ అవుతోంది. ఆయన సగటు ఫలసాయం వరికి సంబంధించి ఎకరాకు 45 బ్యాగులు ఉం



*హిమాలయాలకు దిగువన ఉన్న ఉత్తరాన ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన మాన్‌సింగ్ 70 బెలాహి రకం పశువులను పోషిస్తున్నాడు.*

టోంది. అదే సమయంలో ఇతరులకు 30 బ్యాగులు మాత్రమే వరి సాగు చేయగలుగుతున్నారు. ఇవికాక, ఆయన పశువుల సంపద కారణంగా సామాజికంగానూ, సాంస్కృతికంగానూ గౌరవ మర్యాదలు లభిస్తున్నాయి. కుమార్తెల వివాహాలు చేసినప్పుడు వారి వెంట కొన్ని ఆవులను ఆయన అందిస్తున్నాడు. అవి ఆయా కుటుంబాల పాల అవసరాలను తీరుస్తున్నాయి.

## మరి కొందరు పశుపోషకుల గురించి....

1. బెలాహీ గో సంపద గుజ్జర్ కమ్యూనిటీకి ప్రత్యేకమైనది. వారికి సొంత భూములుంటూ లేవు. పశువుల పోషణ మాత్రమే వారి జీవనాధారం. ఈ జాతి గోవులు హిమాలయాలకు దిగువున ఉన్న గడ్డి మైదానాలలోనే పెంచుతూ ఉంటారు. వాటిని పోషించేందుకు ఎక్కువ ఖర్చు అవదు. అలాగే వాటి నుంచి వచ్చే ప్రయోజనాలు కూడా పరిమితమే. అందుకు తగినట్టే వాటి పోషణ జరుగుతుంది. ఈ తరహా ఆవులు రోజుకు 4-5 సార్లు పాలు ఇస్తాయి. వీటిని కాపాడేందుకు పూర్తికాలపు కాపరిని నియమిస్తారు. సగటున వీటినుంచి పాల దిగుబడి రోజుకు 4-5 లీటర్లు ఉంటుంది. ఈ పాలల్లో 5.5 శాతం వరకు ఫాట్ ఉంటుంది. సంకర జాతి ఆవుల పాలలో ఫాట్ దాదాపు 4 శాతం మాత్రమే ఉంటుంది. పాలకు లీటరుకు రూ.30 ధర వస్తుంది. ఈ జాతి ఎద్దులు, గొడ్లను పొలం పనులకు ఉపయోగిస్తారు. సుందరనగర్ పశువుల సంతలో ఏడాది వయసున్న బెలాహీ ఎద్దుల జత ఖరీదు రూ.25000 - రూ.30000 పలుకుతుంది. వారికి భూమి అన్నది లేని కారణంగా పశువుల వ్యర్థాలను ఎరువు కింద రూ.3000 - రూ.5000కు అమ్ముతుంటారు. ఈ రకంగా వారికి వచ్చే ఆదాయం కోసం రెండు మూడు నెలల పాటు బహిరంగ ప్రదేశాలలో జాగ్రత్తగా పోషించాల్సి ఉంటుంది. మైదానాల్లో గడ్డి మేతకు అక్కడ అనుమతి ఉన్న కారణంగా వాటి మేత కోసం ప్రత్యేకం ఏ ఖర్చూ ఉండదు. వాటికి అదనంగా అందించే పోషకాలు ఏమీ ఉండవు. వాటి వైద్యానికి ఖర్చు కూడా ఏమీ ఉండదు. ఏడాది మొత్తంలో ఒక్కో పశువు వైద్యం కోసం చేసే ఖర్చు గట్టిగా రూ.10 కూడా మించదు. అయితే వలసల సమయంలోనూ, లేదా ఇతర కారణాల వల్ల ఒకటి రెండు చనిపోవటం సర్వసాధారణం.

2. కేరళలోని తలసెరీ గ్రామానికి చెందిన శ్రీమతి రోజా నిజానికి వ్యవసాయ కూలీగా జీవితం సాగిస్తోంది. అయితే ఆమె 50 మలబరీ గొర్రెలను పెంచుతోంది. పాలు, పశువుల వ్యర్థాలు, కోడె వయసు గొర్రెల అమ్మకం రూపంలో ఆమెకు నెలకు రూ.15000 ఆదాయం వస్తోంది.

3. తమిళనాడులోని తిరుసల్వేలి జిల్లా అలవంతకులం గ్రామానికి చెందిన సెమీ ఆరిడ్‌వి. జాన్ చెవ్వాడు జాతికి చెందిన 170 మేకలను పెంచుతున్నాడు. ఈ మందలోని పొట్టేళ్లను మతపరమైన కార్యక్రమాలలో వినియోగిస్తారు. ఈ కారణంగా వీటి ద్వారా ఆయనకు గణనీయమైన ఆదాయం వస్తుంది. అందువల్లనే చాలా మంది ఈ రకం మందలను పెంచుతుంటారు.

4. ఇక తమిళనాడులో పాక్షికంగా మెట్ట ప్రాంతమైన తూత్తుకుడి జిల్లాలో శ్రీ పాల్‌రాజ్ వెంబూరు జాతికి చెందిన 60 మేకలను సాకుతున్నాడు. ఇప్పుడు ఈ ప్రాంతంలో ఈ జాతి మేకల పెంపకం జోరుగా సాగుతోంది.

5. తమిళనాడులోని నీలగిరి కనుమల్లో సముద్ర మట్టానికి 1500 మీటర్ల ఎత్తున తోడా జాతి పశువులు అక్కడ నివసించే తోడా తెగ వారికి జీవనోపాధిగా భరోసా ఇస్తోంది. ఈ ప్రాంతం లోని గిరిజన తెగకు చెందిన రైతన్న శ్రీ రంజిత్ (గడ్డిముండ్) పెద్ద సంఖ్యలో ఈ ఆవుల పెంపకం చేస్తున్నాడు. వాటి పాలను విక్రయించడం ద్వారానే వారు జీవనం సాగిస్తున్నారు.

ఈ ఉదాహరణలన్నీ సానుకూల వైవిధ్యాలు, వీటిని దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అమలుచేయడానికి అనువైన ఉత్తమ పద్ధతులుగా గుర్తించాలి. స్థానిక జాతులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న ప్రతి ఒక్కరికి వీరి అనుభవాలను తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ప్రారంభం మాత్రమే. వీటిని పరిశీలించి స్థానిక కమ్యూనిటీలను, పశుపోషకులను ప్రోత్సహించేందుకు అవసరమైన విధాన రూపకల్పనలో ప్రభుత్వానికి, శాస్త్రవేత్తలకు, విధాన నిర్ణేతలకు మార్గదర్శకం చేస్తాయి. ఇండ్లలోనే పెంచడానికి అనువైన పశు సంతతిని వృద్ధిచేయడానికి ఈ విధానాలు అత్యుత్తమమైనవి అనటంలో సందేహం లేదు.

## రిఫరెన్స్‌స్


1. బెలాహీ ఆవుల పోషకులపై ఐసీఏఆర్ - నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనెటిక్ రిసోర్సెస్ (కర్నాల్, 132001 - హర్యానా - ఇండియా)కు చెందిన డాక్టర్ వికాస్ వోహ్రా (సీనియర్ సైంటిస్ట్, పశువుల జన్యుచిత్రం - పెంపకం విభాగం) పంపించిన ఈ మెయిల్ నోట్

2. బ్రీడ్ సెవెయిర్స్ అవార్డ్స్ (2009-2016) ంంం.. లైవ్‌స్టాక్ కీపర్స్ విశేషాలు - 7 పుస్తకాలు (ప్రచురణ - సేవా సంస్థ, పుదురై, తమిళనాడు, ఇండియా ( కూడా చూడండి). ◆



**P Vivekanandan**
SEVA, 45, T.P.M. Nagar, Virattipathu,
Madhurai - 625 010 Tamil Nadu, India.
E-mail : vivekseva@gmail.com



ఆంగ్లమూలం :
లీసా ఇండియా, సంపుటి 19, సంచిక 3, సెప్టెంబర్ 2017.



బ్రౌన్ టాప్ చిరుధాన్యాలు (మిల్లెట్స్) సాగు కారణంగా కొర్రెల రఘు అని పేరు సంపాదించుకున్న రైతన్న.

# జ్ఞాపకాల దొంతర నుంచి సాగులోకి వచ్చిన పంట

## బ్రౌన్ టాప్ మిల్లెట్స్

**అనితా రెడ్డి – కృష్ణప్రసాద్. జి**

**కర్నాటకలో నిరుపేదల రోజువారీ భోజనంలో చిరుధాన్యాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇటీవలి కాలంలో తిరిగి ఈ చిరు ధాన్యాలకు వారి ఆహారంలో సరైన గుర్తింపు వస్తోంది. అది గమనించిన కారణం గానే రైతు సోదరులు కూడా బ్రౌన్ టాప్ మిల్లెట్స్ (చిరుధాన్యాలు) సాగును పెద్ద ఎత్తున చేపడుతున్నారు. వీటిని భూసారం క్షీణించిపోయిన నేలల్లో కూడా సాగుచేయవచ్చు. వాటికి నీటి అవసరం కూడా తక్కువే. వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే అనేక సమస్యలకు ఇవి సరైన పరిష్కారం చూపిస్తాయి. అంతేకాక వీటిలో ఉన్న పోషకాల విలువ కూడా చాలా ఎక్కువే. ఈ కారణంగా వీటిని ఆహారంలో భాగం చేసుకోవటం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించుకోవచ్చు. అంతేకాక జీవనశైలి కారణంగా పల్లెల్లో లేదా పట్టణాల్లో నివసించే పేదప్రజానీకానికి సంక్రమించే అనేకానేక వ్యాధులనుంచి రక్షణ ఇవ్వగలిగిన ఈ ధాన్యాలు గొప్ప వరప్రసాదం అని చెప్పవచ్చు.**

కన్నడిగులు ఈ బ్రౌన్‌టాప్ మిల్లెట్స్‌ను సిగ్నల్ గ్రాస్ అని వ్యవహరిస్తారు. చిరుధాన్యాలలో ఇవి చాలా అరుదుగా మాత్రమే లభిస్తుంటాయి. దేశీయమైన ఈ మిల్లెట్స్ కర్నాటక - ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలలో విరివిగా సాగవుతుంది. ముఖ్యంగా కర్నాటకలోని తుముకూరు, చిత్రదుర్గాన చిక్కబళ్లాపూర్ జిల్లాల్లోను, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాల్లో వీటిని ఎక్కువగా సాగుచేస్తుంటారు.

కన్నడలో కొర్రలు, తెలుగులో అండా కొర్రలు అంటారు. ఉత్తర-మధ్య భారత దేశంలోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో వీటిని కొద్దిగా సాగుచేస్తుంటారు. వాటి వినియోగం కూడా తక్కువే.

బ్రౌన్ టాప్ మిల్లెట్స్ కరువు పీడిత ప్రాంతాలలో కూడా నిలదొక్కు కోగలుగుతాయి. ఎంతటి ఉష్ణ వాతావరణాన్ని అయినా తట్టు కుంటాయి. అయినా కూడా వరద నీటికి ముంపునకు గురయ్యే ప్రాంతాలలో కూడా వీటిని సాగు చేయడం సర్వసాధారణం. కొర్రలకు ఉన్న ఈ ప్రత్యేకతలే ఇతర పంటలతో పోల్చినప్పుడు ఈ పంటల సాగులో వేరుగా నిలుపుతాయి. ఈ మిల్లెట్స్‌కున్న మరో ఉత్తమ లక్షణం ఏమిటంటే - ఇతర చెట్ల నీడలో కూడా ఇవి నిలదొక్కుకోగలవు. అంటే చింత చెట్టు కింద కూడా ఇవి స్థిరంగా నిలిచి ఉంటాయి. ఈ కారణంగానే చాలా చోట్ల చింత చెట్ల కింద వీటి సాగును రైతులు చేపట్టడం గమనించవచ్చు.

ముఖ్యంగా పావగడ, మధుగిరి, సిరా (కర్నాటకలోనివి) పరిసరాల్లో చింత చెట్ల నీడనే రైతులు వీటిని సాగుచేస్తుంటారు. ఆయా ప్రాంతాలలో అక్కడి ప్రజల నిత్యాహారంలో వీటికే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. వాతావరణ మార్పులను తట్టుకో గలగడంతోపాటు మెట్ట భూముల్లో కూడా సాగయ్యే లక్షణంతో పాటు వీటిలో పుష్కలంగా ఉన్న పోషకాల కారణంగా వీటి పెరుగుదల స్థిరంగా ఉంటుంది.

సాధారణంగా ఈ పంట సాగును ఏప్రిల్ మధ్య ప్రారంభించి ఆగస్టు వరకు చేపడతారు. ఆ తరువాత సాగు చేసినా ఫలసాయం స్వల్పంగానే ఉంటుంది. దీనిని ఏక పంటగా కాని, ఇతర పంటలతో పాటు మిశ్రమ పంటగా కానీ సాగుచేయవచ్చు. ఇతర చిరుధాన్యాలతో కలిపి సాగు చేయడం మంచి ఫలితం ఇస్తుంది. మిశ్రమ పంటగా కందులను సాగుచేయవచ్చు. అంటే ప్రతి 12 బ్రౌన్ టాప్ మిల్లెట్స్‌తో వీటిని నాటవచ్చు.

ఈ బ్రౌన్ టాప్ మిల్లెట్స్‌కు ఉన్న మరో సద్గుణం ఏమిటంటే తక్కువ వ్యవధిలోనే అంటే 75 నుంచి 80 రోజులలోనే పంట చేతికి వస్తుంది. కొంతమంది రైతన్నలు పశువులకు మేతగా ఉపయోగించేందుకు కూడా ఈ పంట వేస్తారు. ఇందుకోసం సాగు చేసినప్పుడు 50 రోజుల్లోనే పంట చేతికి వస్తుంది. ఇలా తక్కువ వ్యవధిలోనే పంట చేతికి వచ్చే కారణంగా దీనిని ఆగస్టులో కూడా ప్రారంభించవచ్చు. అయినా కూడా మంచి ఫలితం అందుతుంది. ఋతుపవనాలు ఆలస్యమైనా ఎలాంటి ఇబ్బంది ఉండదు. నేలలో నాట్ల సమయంలో ఏ కొద్ది తేమ ఉన్నా చాలు. ఆ తరువాత ఒకటి రెండు వర్షాలు కురిస్తే చాలు. బ్రాడ్‌కాస్టింగ్ విధానంలో ఎకరాకు 7 లేక 8 క్వింటాల్స్ దిగుబడి వస్తుంది. పశువుల మేతకు రుచికరంగా ఉపయోగపడే విధంగా నాలుగు ట్రాక్టర్ల మేత లభిస్తుంది.

ఈ చిరుధాన్యాలలో పుష్కలంగా పోషకాలు ఉంటాయి. చాలా రుచికరంగా కూడా ఉంటాయి. వాటిలో ఏమాత్రం జిడ్డు ఉండదు. అవసరమైన పోషకాలన్నీ సమృద్ధిగా ఉన్నాయి. మిగిలిన చిరుధాన్యాలతో పోలిస్తే వీటిలో సహజసిద్ధమైన పీచు పదార్థం ఎక్కువగా లభిస్తుంది. కొర్రెల్లో దాదాపు 12.5 శాతం పీచు ఉంటుంది. అందువల్ల జీవనశైలి కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలకు ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. గుండె సంబంధ వ్యాధులు కానీ, పెద్ద పేగుల వ్యాధులు కానీ, మధుమేహం వంటివి కానీ వీటి ఆహారంలో నిత్యం తీసుకునే వారిలో కనిపించనే కనిపించవు. స్వల్ప వ్యవధిలో పశుగ్రాసం అందించడంలో దీనికి సాటి లేదు. వీటి సాగు వల్ల మరికొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కొబ్బరి, అరెకనట్ తోటల పెంపకంలో వీటిని నేలను సిద్ధం చేసేందుకు సాగుచేయవచ్చు. భూమిని కోత నుంచి కాపాడుకోవచ్చు. అధికంగా గడ్డి ఇస్తుంది. భూసారంలో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తుంది. ఆకులు పదునుగా ఉన్నందున పొలంలోకి ఎలుకలు రాకుండా అడ్డుకుంటుంది. కొబ్బరి, అరెకనట్ తోటల పెంచే సమయంలో రైతులు వీటిని సాగుచేయడానికి ఆసక్తి చూపిస్తారు.

## వీటికి తిరిగి పుంజుకోగలవు

మైసూరు, మాండ్యా పరిసరాలలో తరచుగా కరువుకాటకాలు తలెత్తుతుంటాయి. వరుసగా మూడు సంవత్సరాల కరువు పరిస్థితులు అక్కడి రైతన్న వెన్ను విరిచాయి. ఈ పరిస్థితుల్లో చిరుధాన్యాల సాగు వారికి సత్ఫలితాలు సాధించి పెట్టింది. మాండ్యా ప్రాంతాలకు కృష్ణరాజ సాగర్ డ్యామ్ నుంచి రబీ, ఖరీఫ్ పంటలకు నీటి వసతి లభించింది. అయితే అంతకుముందు సంవత్సరాల్లో కరువు, నీటి కొరత కారణంగా సాగునీటి సదుపాయంతో పంటల సాగుకు ప్రత్యామ్నాయాలు వెతకాల్సి వచ్చింది. 2015లో సహజ సమృద్ధ నిర్వహించిన వర్క్‌షాప్‌లు, మిల్లెట్స్ మేలా రైతులకు అవగాహన కలిగించడంలో విజయం సాధించింది. నీటి వనరులు ఉంటేనే సాగు చేసే వరి, చెరకు పంటలకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటల సాగు గురించి వారికి మార్గం చూపించింది. ఈ కార్యక్రమాలలో చిరుధాన్యాల ప్రాధాన్యతను, ప్రయోజనాలను, రబీ కాలంలో సరైన ప్రత్యామ్నాయాలుగా వివరించింది. అప్పటినుంచి చిరుధాన్యాలు, ప్రత్యేకించి బ్రౌన్ టాప్ మిల్లెట్స్ సాగు విస్తరించింది. ఇవి కరువు పరిస్థితులను తట్టుకోగలవు. రైతన్నలు సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాత వాటి దిగుబడి గురించిన అంచనాలు ఖచ్చితంగా నిర్ధారించుకున్న తరువాతనే ఈ చిరుధాన్యాల సాగుకు ముందుకు వస్తున్నారు.

హలెబూడనూరుకు చెందిన రైతన్న పుట్టస్వామి తన అభిప్రాయాన్ని ఇలా వ్యక్తం చేసారు. ''వరి సాగుతో పోల్చినప్పుడు చిరుధాన్యాలను సాగుచేసేందుకు ఎక్కువ నీరు అవసరం లేదు. నేను బ్రౌన్ టాప్ మిల్లెట్స్ సాగు చేపట్టినప్పుడు దిగుబడి విషయంలో పెద్దగా అంచనాలు పెట్టుకోలేదు. అందుకు కారణం అది మండు వేసవి కావటమే. నీటిలో తేమ శాతం తగ్గిపోయింది. అయితే దిగుబడి నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. కరువు పరిస్థితులను తట్టుకోవటమేకాక మంచి దిగుబడి వచ్చింది. మరో విషయం ఏమిటంటే ఈ పంటను సాగుచేసిన పొలాల్లో చీడపీడల జాడ కూడా కనిపించలేదు'' ఒకప్పుడు మాండ్య ప్రాంతంలో ఈ బ్రౌన్‌టాప్ మిల్లెట్స్ ప్రధానమైన ఆహారంగా ఉన్న విషయం ఆయనకు గుర్తుంది. ఇటీవలి కాలంలోనే అంటే గత మూడు నాలుగు దశాబ్దాలలోనే వాటి స్థానంలో వరిధాన్యం లేదా గోధుమలు వాడుకలోకివచ్చినట్టు ఆయన చెప్పారు. ఈ బ్రౌన్‌టాప్ మిల్లెట్స్ నేలలో నిల్వ ఉన్న కొద్దిపాటి తేమతోనే సాగు చేయడం సాధ్యమేనని ఇక్కడి రైతులు గుర్తించారని, అందువల్ల

వరి సాగు తర్వాత వీటి సాగును చేపడుతున్నారనేది ఆయన అభిప్రాయం.

మరో రైతన్న సీ.పీ. కృష్ణ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేసారు. ఆయన మాండ్య జిల్లాలోని గులురూదొడ్డికి చెందిన వారు. ఆయనకు కూడా పెద్ద మొత్తంలో దిగుబడిని సాధించగలిగాడు. ఆయన మాటల్లో.. "వీటి సాగుకు మేం ఖర్చు చేసిన మొత్తం చాలా తక్కువే. విత్తనాలు కొనటమే తప్ప రసాయనాలు ఉపయోగించాల్సిన అవసరం రాలేదు. భూమిలో మిగులుగా ఉన్న కొద్దిపాటి తేమ సాయంతోనే ఇబ్బడిముబ్బడిగా ఫలసాయం అందించింది. ఇప్పుడు మాకు స్పష్టత వచ్చింది. మెట్ట భూముల్లో సాగుచేయడానికి అనువైన ఈ పంట సాగును చేపడితే నీటి కొరత సమస్య పరిష్కారమైపోతుంది."

హెండోర్ గ్రామానికి (సిరా తాలూకా, తుంకూరు జిల్లా) చెందిన రఘు ఈ పంట విషయంలో రైతన్నలలో చైతన్యం కలిగించేందుకు విపరీతంగా కృషిచేసారు. ఆయన కృషి ఫలితం గానే ఆయనను అందరూ కొర్రెల రఘుని వ్యవహరిస్తారు. వీటిని సాగుచేయడంతో పాటు ఇతర రైతన్నలకు అవసరమైన విత్తనాలను కూడా సరఫరా చేస్తుంటారు. అవి మాత్రమే కాక, మార్కెటింగ్ విషయాలలోనూ, ఇతర సేవా రంగాలలోనూ కూడా ఆయన తన వంతు చేయూతను అందించేవారు. "బ్రౌన్‌టాప్ మిల్లెట్స్ సాగు ఖర్చుల భారాన్ని తగ్గిస్తుంది. స్వల్ప పెట్టుబడితో రైతులు గరిష్ఠమైన ఫలితాలను సాధించవచ్చు."

ప్రస్తుతం ఉత్తర కర్నాటకలోని ప్రాంతాలకు కూడా బ్రౌన్‌టాప్ మిల్లెట్స్ సాగు విస్తరిస్తున్నది. హనుమాన్‌హల్లి, మాతిఘట్ట గ్రామాలలో (కుండగల్ తాలూకా, ధార్వాడ్ జిల్లా) కొర్రెల సాగు విస్తరిస్తున్నది. కొర్రెల వాతావరణ పరిస్థితులను తట్టుకోగలిగిన సామర్థ్యం గమనించిన కొప్పల ప్రాంత రైతులు కూడా గత మూడేండ్లుగా వీటిని సాగుచేస్తున్నారు. ప్రస్తుతం 2000 మం దికి మించిన కర్నాటక రైతులు కొర్రెల సాగు చేపడుతున్నారు.

## పెరుగుతున్న సవాళ్లు

వాతావరణంలో మార్పులను తట్టుకోగలిగిన బ్రౌన్ టాప్ మిల్లెట్స్ సాగు చేయడం ఇతర అన్ని పంటలకన్నా ప్రత్యామ్నాయం అని రైతులందరూ గుర్తిస్తున్నారు. అయితే స్వల్ప వ్యయంతోనే బ్రౌన్‌టాప్ మిల్లెట్స్ సాగు చేయడం సుసాధ్యమే అయినా, వాటిని శుద్ధి చేయడం కష్టసాధ్యంగా తయారైంది. ఎందుకంటే ఈ విత్తులపై ఉన్న పొర చాలా గట్టిగా ఉంటుంది. ఈ కారణంగానే క్వింటాల్ మిల్లెట్స్ విత్తుల నుంచి 40 నుంచి 50 కిలోల వరకు

> వీటి ప్రయోజనాలను గుర్తించిన కర్నాటక వ్యాప్తంగా 2000 మంది వ్యవసాయదారులు కొర్రెలు సాగుచేస్తున్నారు.



మాత్రమే రైతులకు దక్కుతోంది. ఇదివరలో తిరుగురాళ్లను ఉపయోగించి విత్తుల పైపొరలను శుద్ధి చేసేవారు. ఇప్పుడు వాటి స్థానంలో పిండిమరలను ఉపయోగిస్తున్నారు. వీటిపైనే ఇతర రకాలైన చిరుధాన్యాల శుద్ధీకరణ కూడా చేస్తున్నారు. అయితే మిల్లెట్స్ విత్తనాలు చాలా చిన్నవిగా ఉంటాయి. అందువల్ల శుద్ధి సమయంలో ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. శుద్ధిచేసిన తర్వాత కూడా మిల్లెట్స్ ధాన్యంపై ఎంతో కొంత పొట్టు ఉండిపోతుంది. దానిని తొలగించేందుకు చెరగడం తప్పనిసరి. మిల్లెట్స్ బియ్యం గింజ కూడా చిన్నవిగానే ఉంటాయి. వాటి నుంచి రాళ్లను తొలగించడం చాలా కష్టం. ఈ సమస్యల కారణంగా వీటి శుద్ధీకరణ అనేది రైతులకు పెద్ద సమస్యగా మారింది. అందువల్ల మెరుగైన శుద్ధి యంత్రాలను రూపొందించడం అవసరం. ముప్పయ్ సంవత్సరాల క్రితం బ్రౌన్ టాప్ మిల్లెట్ల స్థానాన్ని వేరుశెనగ ఆక్రమించింది. శుద్ధి చేయడం సులభం కావడంతో వేరుశెనగ సాగు విపరీతంగా విస్తరించింది. రైతులకు మంచి ఆదాయం అందిస్తూ వచ్చింది.

బ్రౌన్ టాప్ మిల్లెట్స్ సాగు ఎన్ని ప్రయోజనాలు అందించినా, ఎంతగా ప్రాచుర్యం సంపాదించుకున్నా ఇది కొన్ని ప్రాంతాలకే పరిమితం అవుతోంది. అంతేకాదు, చాలా పరిమితంగానే సాగవుతున్నది. దాదాపుగా అంతరించిపోయే స్థితికి చేరుకుంది. ఈ పంటను కాపాడుకోవటం, ప్రచారంలోకి తీసుకురావటం, ఉపయోగకరమైన పరికరాలను రూపొందించడం ఆహార భద్రత కల్పించేందుకు అనువైన ఈ బ్రౌన్ టాప్ మిల్లెట్స్ సాగును ప్రోత్సహించడం తక్షణ అవసరం. పోషకాహార లోపం సరిచేయడానికి, వాతావరణ పెను మార్పులను తట్టుకోగలిగిన ఈ మిల్లెట్స్ సాగు రైతన్నల జీవనోపాధికి శ్రీరామరక్ష వంటిది. దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ◆

**Krishna Prasad G**
Sahaja Samrudha
No. 7, 2nd Cross, 7th Main, Sulthanpalya
Bengaluru - 560032.
Email : sahajaindia@gmail.co

ఆంగ్లమూలం :
లీసా ఇండియా, సంపుటి 19, సంచిక 4, డిశంబర్ 2017.